


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 31 | కర్నూలు | ఆదివారం మార్చి 08 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi





## ఈ ఆరోపణలపై ప్రజలకు జగన్ సమాధానం చెప్పగలరా: లోకేష్



అమరావతి:(శ్రీచక్ర) మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డి అనుచరుల జేబుల్లో వేలకోట్లు చేరాయని ఆరోపణలు వచ్చాయని ఎపి మంత్రి లోకేష్ తెలిపారు. గతంలో అక్రమ మద్యం.. వేల కుటుంబాలను నాశనం చేసిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నగదు లావాదేవీలకు సంబంధించి ఆధారాలను ఇడి బయటపెట్టిందని తెలియజేశారు. ఈ ఆరోపణలపై ఎపి ప్రజలకు జగన్ సమాధానం చెప్పగలరా? అని..సమాధానం చెప్పలేక.. నిశ్శబ్దమే జగన్ సమాధానమా? అని లోకేష్ ప్రశ్నించారు. ఇదేనా జగన్ 2019లో నిషేధం అమలు చేస్తానన్న హామీ వెనక అసలు కథ? అని లోకేష్ విమర్శించారు.

## త్వరలోనే రివర్స్ మైగ్రేషన్ మొదలు: సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ, మార్చి 7(శ్రీచక్ర) : ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా స్థానికులతో కలిసిపోయే అత్యుత్తమ డిప్లొమాట్స్ భారతీయులే అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు 'రైసినా డైలాగ్-2026'కు ఆయన హాజరై.. 'సాంకేతికత - సుపరిపాలన - భవిష్యత్తు' అనే అంశంపై కీలక ప్రసంగం చేశారు. ప్రపంచ దేశాలకు విస్తృత సేవలు అందిస్తున్న వారిలో భారతీయులే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ప్రత్యేకించి ఐటీ సహా వివిధ రంగాల్లో గ్లోబల్ కమ్యూనిటీ, ప్రపంచ సంక్షేమానికి భారతీయులు విస్తృత సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో సిలికాన్ వ్యాలీలాంటి చోట్లకు మేధో వలసలు జరిగాయని.. కానీ త్వరలో రివర్స్ మైగ్రేషన్ మొదలవుతుందని ఆయన తెలిపారు. నిపుణులు, వనరులు ఉన్న చోటికే అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. దూరాలు ఇక అడ్డంకి కాదని, ఎక్కడి నుంచైనా పనిచేసే అవకాశాలు ఉన్నాయని వివరించారు. నాలెడ్జ్ ఎకానమీలో ఎక్కడైనా పెద్ద కంపెనీని ప్రారంభించి పనిచేసే అవకాశాలున్నాయని చంద్రబాబు తెలిపారు. త్వరలో డేటా సెంటర్‌ల కోసం గ్రీన్ ఎనర్జీని పెద్దఎత్తున ఉత్పత్తి చేస్తున్నామన్నారు. భారత్‌లో ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ జరుగుతోందని చెప్పారు. త్వరలో విద్యుత్ ఎగుమతి చేసేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రీన్ అమ్మోనియా కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి చేస్తున్నామని ఆయన చెప్పారు.ఏఐ, క్వాంటం ఏఐ ఆల్గారిథమ్స్‌లో పెద్ద అవకాశాలున్నాయన్నారు సీఎం. ఇటీవల ట్రైనింగ్ కోసం పిలుపు ఇస్తే 50వేల మంది రిజిస్టర్ చేసుకున్నారని వెల్లడించారు. ఏజింగ్ సమస్యను ఎదుర్కొంటున్న దేశాలు జనాభా నిర్వహణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫెర్టిలిటీ రేటును 1.5 నుంచి 2.1కు పెంచేందుకు పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందించామని చంద్రబాబు తెలిపారు. మూడో బిడ్డ పుడితే రూ.25వేల ఆర్థిక సాయం, నెలవారీగా రూ.వెయ్యి అందించాలని నిర్ణయించామని చెప్పారు. చైల్డ్ కేర్ లీవ్‌లాంటి ప్రోత్సాహకాలు ఆలోచిస్తున్నామని వివరించారు.ఓ ప్రజాప్రతినిధిగా గతంలో జనాభా నియంత్రణపై మాట్లాడానని.. జనాభా నిర్వహణ పాలసీని ప్రోత్సహిస్తున్నానని ఆయన చెప్పారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా జనాభా వృద్ధిపై దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భారత్‌లో గతంలో పెద్ద కుటుంబాలు దేశ ఆస్తిగా ఉండేవని.. ఇప్పుడు మైక్రో ఫ్యామిలీలుగా మారాయన్నారు. ఈ విషయంలో ప్రజల దృష్టి కోణం మార్చే ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## అరకులోయలో అగ్నిప్రమాదం..

### గిరిజన రైతు కాఫీ తోట దగ్ధం



అల్లూరి జిల్లా, మార్చి 7(శ్రీచక్ర) : అల్లూరి జిల్లాలోని బస్కి పంచాయతీ కంజరి తోటలో అగ్నిప్రమాదం జరిగింది. ఓ గిరిజన రైతుకు సంబంధించిన కాఫీ తోట దగ్ధమైంది. ఈ ఘటనలో జి. అప్పలనాయుడుకి చెందిన సుమారు 2 ఎకరాల కాఫీ తోట మంటల్లో కాలిపోయింది. ఈ అగ్నిప్రమాదంలో కాఫీతో పాటు మిరియాల పంట కూడా పూర్తిగా కాలిపోయింది. గ్రామస్తులు సకాలంలో స్పందించి మిగిలిన తోటలకు మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు.అయితే, స్థానిక అధికారులు కూడా ఇప్పటికే ఆ ప్రాంతానికి వెళ్లి మిగిలిన తోటలను రక్షించడానికి చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో రైతుకు దాదాపు రూ.5 లక్షల పంట నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఏళ్ల తరబడి కష్టపడి పెంచుకున్న తోటలు కళ్లముందే బూడిదవ్వడంతో రైతు అప్పలనాయుడు కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. ఏపీ ప్రభుత్వం స్పందించి బాధిత రైతుకు తక్షణ పరిహారం అందించి ఆదుకోవాలని స్థానికులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పర్యాటక ప్రాంతమైన అరకులోయలో ఇలాంటి ఘటనలు జరగడం రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## విజయవాడలో కాల్పుల కలకలం..

### పోలీసులు, ఈగల్ అధికారులపై ఫైరింగ్

విజయవాడ, మార్చి 7 : విజయవాడ బస్టాండ్ సమీపంలోని ఓ హోటల్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఊహించని పరిణామం ఎదురైంది. ఓ వ్యక్తి పోలీసులపైనే తుపాకీతో కాల్పులు జరిపేందుకు ప్రయత్నించడం నగరంలో సంచలనంగా మారింది. విజయవాడ పోలీసులు, ఈగల్ అధికారులు బస్టాండ్ సమీపంలోని బాలాజీ హోటల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. తనిఖీ చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి అకస్మాత్తుగా తన వద్ద ఉన్న తుపాకీతో అధికారులపై కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు.ఈ సమయంలో నిందితుడు ట్రిగ్గర్ నొక్కినప్పటికీ, టెక్నికల్ లోపం కారణంగా బుల్లెట్ ఛాంబర్‌లోకి రాకపోవడంతో అధికారులు ప్రాణాపాయం నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. కాల్పులు విఫలం కావడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పోలీసులు, ఈగల్ అధికారులు ప్రాణాలకు తెగించి అతడిని వెంటాడి పట్టుకున్నారు. నిందితుడు తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా, నెల్లికుదురు ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి 9 ఓఓ పిస్టల్, ఐదు రౌండ్ల బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు నిందితుడిని అతి కష్టం మీద అదుపులోకి తీసుకుని, తదుపరి విచారణ నిమిత్తం టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి తరలించారు. అసలు ఆ వ్యక్తి విజయవాడకు ఎందుకు వచ్చాడు?, గన్ ఎలా వచ్చింది..?, ఎవరినైనా హతమార్చేందుకు అతడు కుట్ర పన్నాడా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశంలో, సామాన్య ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసింది.




## 'మద్య నిషేధం' హామీ వెనక నిజమైన స్టోరీ ఇదేనా.. జగన్‌కు లోకేశ్ సూటి ప్రశ్న

అమరావతి, మార్చి 7(శ్రీచక్ర) : మాజీ సీఎం జగన్ గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నారా లోకేశ్‌మరోసారి విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన మద్య నిషేధం హామీ గురించి ప్రస్తావిస్తూ.. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంత్రి లోకేశ్ సంచలన పోస్ట్ చేశారు. ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు అటాచ్ చేసిన మంత్రి.. 2019 ఎన్నికల్లో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక ఇదే నిజమైన స్టోరీనా అంటూ వ్యాఖ్యలు చేశారు.'ప్రతి నెలా వంద కోట్ల రూపాయల కిక్‌బ్యాగ్స్, 3 వేల 500 కోట్లు మనీ లాండరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెలికితీసిన రూ.1048 కోట్ల నగదు లావాదేవీల జాడ ఎక్కడ' అని ప్రశ్నించారు. ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు అటాచ్ చేసిన లోకేశ్...'2019 ఎన్నికల్లో జగన్ మీరు ఇచ్చిన మద్య నిషేధం హామీ వెనుక ఇదే నిజమైన స్టోరీనా. మీరు మద్య నిషేధం గురించి ప్రసంగిస్తూ ఉండగానే ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ మద్యం వేలాది కుటుంబాలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నాశనం చేసింది. ఇదే టైంలో మీ అనుచరుల జేబులు వేలకోట్ల రూపాయిలతో నిండిపోయాయి. ఏపీ ప్రజలకు మీరు సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండడమే మంచిది అనుకుంటున్నారా' అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.

## టీవీ న్యూస్ ఛానళ్ల టీఆర్పీ రిపోర్టింగ్‌పై కేంద్రం నిషేధం

న్యూ ఢిల్లీ,(శ్రీచక్ర) టెలివిజన్ న్యూస్ ఛానళ్లకు సంబంధించిన టెలివిజన్ రేటింగ్ పాయింట్స్(టీఆర్పీ)ను తెలియజేసే నివేదికలను తక్షణమే నిలిపివేయాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ప్రేక్షకాదరణను అంచనా వేసే సంస్థ(బ్రాడ్‌కాస్ట్ ఆడియన్స్ రీసెర్చ్ కౌన్సిల్‌కు కేంద్ర సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాలపాటు లేదా తదుపరి ఆదేశాలు జారీ అయ్యేంత వరకూ టీఆర్పీ ప్రక్రియను నిలిపివేయాలని స్పష్టం చేసింది. అవసరమైతే పరిస్థితులను సమీక్షించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.కాగా.. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఇటీవల కొన్ని టీవీ న్యూస్ ఛానళ్లు అనవసర సంచలానత్మక, ఊహాజనితమైన కథనాలు వెలువరించడాన్ని కేంద్రం గమనించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రజల్లో అనవసర ఆందోళనలు, అపోహలు తలెత్తకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి కథనాల వల్ల సాధారణ ప్రజలు, ముఖ్యంగా యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయిన కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళనకు గురవుతారని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.టీఆర్పీ వ్యవస్థపై వివాదాలు తలెత్తిన కొన్ని సందర్భాల్లో గతంలోనూ పలుమార్లు తాత్కాలిక నిషేధం విధించారు. తాజా నిర్ణయంతో టీవీ వార్తా రంగంలో టీఆర్పీ ఆధారిత పోటీపై మరోసారి చర్చ మొదలైంది. దీంతో న్యూస్ ఛానళ్ల మధ్య రేటింగ్ పోటీ కొంతకాలం తగ్గే అవకాశముంది. టీఆర్పీ ఆధారంగానే టీవీ ఛానళ్ల ప్రేక్షకాదరణను అంచనా వేస్తుంది బార్క్. ఈ డేటా ఆధారంగా ప్రకటనదారులు తమ ప్రకటనల పెట్టుబడులను నిర్ణయిస్తారు.




## చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం.. పవన్ స్పందన ఇదే

అమరావతి, మార్చి 7(శ్రీచక్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫిల్మ్ అవార్డులను ప్రకటించింది. ఈ అవార్డుల్లో అత్యున్నతమైన ఎన్టీఆర్ జాతీయ పురస్కారం మెగాస్టార్ చిరంజీవికి ప్రకటించారు. చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం రావడంపై జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ఆనందం వ్యక్తం చేశారు. చిరంజీవికి అభినందనలు తెలియజేశారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.'అన్నయ్య, అగ్రశ్రేణి కథానాయకులు చిరంజీవికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ప్రకటించడం సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంగా చిరంజీవికి హృదయపూర్వక అభినందనలు.్డి అవార్డుకు సింగీతం శ్రీనివాస రావు, నాగిరెడ్డి-చక్రపాణి అవార్డుకు అశ్వినీ దత్, రఘుపతి వెంకయ్య అవార్డుకు రమేష్ ప్రసాద్, కాంతారావు అవార్డుకు ఆర్. నారాయణమూర్తి, సి. నారాయణరెడ్డి (సినారే) అవార్డుకు సుద్దాల అశోక్ తేజ, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్ఆర్) అవార్డుకు జయసుధ ఎంపికయ్యారు. వీరందరికీ పవన్ అభినందనలు తెలియజేశారు.

## కల్తీ నెయ్యి కేసు.. విజయభాస్కర్‌రెడ్డికి హైకోర్టులో దక్కని ఊరట

కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్ షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్ కుమార్ కోర్టుకు వివరించారు. కాగా, సికింద్రాబాద్‌కు చెందిన విజయభాస్కర్‌రెడ్డిని టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితుడిగా(ఏ34) చేరుస్తూ గత నవంబరు 23న నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. అర్హత లేని డెయిరీలకు సహకరించడం ద్వారా ఆయా సంస్థల నుంచి ఆయన భారీగా లబ్ధి పొందారని సిట్ తెలిపింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ.2.50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది.



# సంపాదకీయం

## యుద్ధంలో మిగిలేది విజయగర్వం కాదు, శూన్యమే

యుద్ధం ప్రకటించేది ముసలివారు, కానీ పోరాడి చనిపోయేది మాత్రం యువకులే " .. రెండో ప్రపంచయుద్ధంలో అమెరికా అధ్యక్షుడుగా వ్యవహరించిన హెర్బర్ట్ హూవర్ చెప్పిన మాట. ఎందుకంటే యుద్ధం వినాశనాన్ని ఆయన కళ్లారా చూశారు మరి. ఇప్పుడు అదే అమెరికాకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న ట్రంప్ దీన్ని నిజం చేస్తున్నారు. యుద్ధాలు చూసిన వారు .. యుద్ధాల్లో పాల్గొన్న వారు ఎవరైనా సరే చెప్పే మాట యుద్ధంలో విజేతలు ఎవరూ ఉండరనే. అయినా ఈ సూక్ష్మాన్ని అర్థం చేసుకునేంత విశాలమైన దృక్పథం లేని ట్రంప్ లాంటి నేతలే ప్రపంచాన్ని ఏలుతున్నారు. చరిత్ర పుటలను తిరగేస్తే కనిపించేది కేవలం రాజ్యాల విస్తరణో, వీరుల పరాక్రమమో కాదు.. ప్రతి యుద్ధం చివరన మిగిలిన శ్మశాన వైరాగ్యం. యుద్ధంలో విజేతలు ఉండరు.. కేవలం ప్రాణాలతో మిగిలిన వారు మాత్రమే ఉంటారు అన్నది జగమెరిగిన సత్యం. కానీ, దురదృష్టవశాత్తూ చరిత్ర నేర్పిన పాఠాలను విస్మరించడమే మానవజాతి అలవాటుగా మార్చుకుంది. ఖొమైనీని చంపేసినా విజయం దక్కలేదు చరిత్రలో యుద్ధాలు ఎప్పుడూ ఒక ముగింపును ఇవ్వలేదు, అవి కేవలం కొత్త అధ్యాయాలకు రక్తపాతంతో కూడిన ప్రారంభాలను మాత్రమే రాశాయి. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖొమైనీని లక్ష్యంగా చేసుకుని అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన నాయకత్వ నిర్మూలన ఆధునిక యుద్ధ తంత్రంలో ఒక సంచలనం కావచ్చు. కానీ, ఒక వ్యక్తిని లేదా ఒక వ్యవస్థ శిఖరాగ్రాన్ని తొలగించినంత మాత్రాన ఆ దేశంపై లేదా ఆ సిద్ధాంతంపై విజయం సాధించామనుకోవడం కేవలం భ్రమ మాత్రమేనని అనంతర పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఇరాన్ వంటి దేశాల్లో అధికారం అనేది కేవలం ఒక వ్యక్తిపై ఆధారపడి ఉండదు. దశాబ్దాలుగా అక్కడ నిర్మితమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్, ఒక బలమైన మతపరమైన అధికార యంత్రాంగం, నాయకత్వం కోల్పోయినప్పుడు మరింత ఉధృతంగా స్పందిస్తాయి. ఇప్పుడు అదే జరుగుతోంది. ఫలితంగా గల్ఫ్ దేశాలు తమ ఎడారి వంటి వాతావరణంలో ఎంతో కష్టపడి నిర్మించుకుంటున్న ఆర్థిక వ్యవస్థకు ముప్పు ఏర్పడింది. శత్రువును నామరూపాలు లేకుండా చేయాలనే ఆకాంక్ష సిద్ధాంతపరంగా బాగుండవచ్చు కానీ, క్షేత్రస్థాయిలో అది అసాధ్యం. విత్తనాన్ని మట్టిలో పాతిపెడితే అది చనిపోదు, మరింత బలమైన వృక్షంగా మొలుస్తుంది. యుద్ధాల విషయంలో కూడా పగ, ప్రతీకారాలు అలాగే రూపాంతరం చెందుతాయి. ఖొమైనీ మరణం తర్వాత ఇరాన్ బలహీనపడిందని జరుగుతున్న పరిణామాలను చూసి ఎవరూ అనుకోవడంలేదు. ఒక కేంద్రీకృత నాయకత్వం లేనప్పుడు, ఆ వ్యవస్థలోని చిన్న చిన్న విభాగాలు స్వయంప్రతిపత్తితో విధ్వంసానికి తెగబడే ప్రమాదం ఉంది. ఇప్పుడు మనం చూస్తున్నట్లుగా, హోర్ముజ్ జలసంధి మూసివేత, అంతర్జాతీయ ఇంధన సరఫరాపై దాడులు, లెబనాన్ నుండి హిజ్బుల్లా ప్రయోగిస్తున్న క్షిపణులు.. ఇవన్నీ ఒక దేశాన్ని దెబ్బకొడితే ప్రపంచం మొత్తం ఎలా వణికిపోతుందో నిదర్శనాలు. విజేతగా నిలిచామని సంబరపడే లోపే, ఆర్థిక మాంద్యం , ప్రాంతీయ అస్థిరత అనే రూపాల్లో ఓటమి తలుపు తడుతోందని ఎప్పటికప్పుడు అనుభవమైన నిజం. యుద్ధంలో గెలిచిన వాడు కూడా ఓడిపోయిన వాడితో సమానమే, ఎందుకంటే ఇద్దరూ తమ ఆత్మీయులను కోల్పోతారు." అని శ్రీశ్రీమద్భాగవతంలో మనం చెప్పుకున్నాం. యుద్ధం ము గురించి చరిత్ర కేవలం గెలిచిన పక్షం పేరును మాత్రమే చెబుతుంది. కానీ ఆ గెలుపు కోసం చెల్లించిన మూల్యాన్ని ఎప్పుడూ విస్మరిస్తుంది. సరిహద్దుల మీద ఎగిరే జెండా ఆ దేశపు ఆత్మగౌరవానికి చిహ్నంగా కనిపించవచ్చు, కానీ ఆ జెండాను మోయాల్సిన యువతరం శ్మశానాల్లో కలిసిపోవడం ఏ విజయానికి సంకేతమనేది ఎవరు చెప్పగలరు? ఆధిపత్యం కోసం జరిగే ఈ పోరాటంలో అగ్రరాజ్యాలుగా వెలుగొందాలని చూసే దేశాలు, తమ భావి తరాల ఉనికినే పణంగా పెడుతున్నాయి. యుద్ధరంగంలో మిగిలేది విజయగర్వం కాదు, శూన్యం మాత్రమే. ఆర్థికంగా బలపడటం కోసం లేదా భూభాగాల కోసం చేసే యుద్ధాలు, ఒక దేశపు వెన్నెముకను విరిచేస్తాయి. యుద్ధం వల్ల కలిగే విధ్వంసం కేవలం భవనాలకూ, ఆస్తులకూ పరిమితం కాదు. అది ఒక దేశపు ఆర్థిక మూలాలను, సామాజిక సమతుల్యతను దశాబ్దాల పాటు కుంగదీస్తుంది. యుద్ధం కోసం వెచ్చించే వేల కోట్ల నిధులు మానవాభివృద్ధికి ఉపయోగపడాల్సినవి, కానీ అవి వినాశనానికి ఖర్చవుతున్నాయి. ఈ ప్రక్రియలో కోల్పోయిన మానవ వనరులు, మేధస్సు మళ్ళీ పునరుద్ధరించలేనివి. విజేతగా నిలిచిన దేశం కూడా పతనమైన ఆర్థిక వ్యవస్థతో, గాయపడిన సమాజంతోనే మనుగడ సాగించాల్సి వస్తుంది. ఇప్పుడు అమెరికా,ఇజ్రాయెల్‌లకు రేపు యుద్ధం చేయాలనుకునే మరో దేశానికీ అదే పరిస్థితి వస్తుంది. ఆధునిక కాలంలో యుద్ధం అనేది కేవలం సైనిక చర్య మాత్రమే కాదు, అది ఒక తరం మేధస్సును, సృజనాత్మకతను అణచివేసే చీకటి అధ్యాయం. యుద్ధం వల్ల కలిగే మానసిక గాయాలు, అస్థిరత సమాజంలో విద్వేష బీజాలను నాటుతాయి. మూడవ ప్రపంచ యుద్ధం ఏ ఆయుధాలతో జరుగుతుందో నాకు తెలియదు కానీ, నాలుగవ ప్రపంచ యుద్ధం మాత్రం రాళ్లు, రప్పలతో జరుగుతుంది..

## కె.వి.ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో క్వాంటం టెక్నాలజీ ఉపన్యాసాలు





కర్నూలు, మార్చి 07 (శ్రీచక్ర): నగరంలోని కె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో క్లస్టర్ యూనివర్సిటీ నందు డిబిటి డి స్టార్ కాలేజ్ స్కీం నుండి భౌతిక శాస్త్ర విభాగం తరపున ఐదు రోజులు శనివారం నుండి11 తేదీ వరకు ఉపన్యాసకులు ""క్వాంటం టెక్నాలజీపై"" శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ హెచ్.అశ్వత్ బాబు (ఐఐఐటీ ) త్రిబుల్ ఐటీ దాస్ ద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికసిద్భారత్ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యసాధనలో ( నేషనల్ క్వాంటం మిషన్ అమరావతి క్వాంటం వ్యాలీ ) క్వాంటం టెక్నాలజీలో కీలక పాత్ర పోషిస్తుందని కళాశాలలో ప్రిన్సిపల్ చెప్పారు. క్లస్టర్ యూనివర్సిటీ అనుసంధానం కళాశాల ఉపన్యాసకులు పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉపన్యాసకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం క్వాంటం కంప్యూటర్ కి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు వాటి ప్రాయోగిక వినియోగంపై ఉపన్యాసకులు అవగాహన కల్పించడం డాక్టర్. అశ్వత్ బాబు క్వాంటం కంప్యూటర్ల ప్రత్యేకత వివరించారు. సాధారణ కంప్యూటర్తో పోలిస్తే క్వాంటం కంప్యూటర్కు క్లిష్టమైన పాత్ర పోషిస్తుందని సైబర్ సెక్యూరిటీ ఆర్టిఫిషియల్ ఆరోగ్య రంగం మరియు శాస్త్రీయ పరిశోధనలు క్వాంటం కంప్యూటర్ భవిష్య త్ లలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ ఫ్ డి పి కార్యక్రమంలో అధ్యాపకులు జ్ఞానాన్ని, పరిశోధనా జ్ఞానాన్ని పెంపొందిస్తుందని ప్రోగ్రాం కన్వీనర్ భౌతిక శాస్త్ర విభాగాధిపతిడాక్టర్.ఎంశారదతెలిపారు.ఐదురోజుల కార్యక్రమంలో క్యూబిడ్స్ క్వాంటం సర్క్యూట్ కాండమ్ గేట్ క్వాంటం అల్గారితం మొదలగు వాటిపై ఉపన్యాసాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగ నిర్వహణ సభ్యుడైన వాసవి దేవి, డాక్టర్.ఎం.పద్మావతి, డాక్టర్.జి.సుధాకర్, డాక్టర్ ఎండి వైడ్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## డిజిపి ఆదేశాలతో .వజ్ర ప్రహార్ "ఆపరేషన్ చేపట్టిన పోలీసులుగంజాయి, మరియు వివిధ మత్తు పదార్థాలపై కాలనీ ప్రజల కు అవగాహన





మార్కాపురం మార్చి 7 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని బాబుజీ కాలనీ, పూల సుబ్బయ్య కాలనీ, ఎరుకల కాలనీలలో ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఆదేశాల మేరకు పోలీసులు "వజ్ర ప్రహార్" ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజ్ ఆదేశాలపై మార్కాపురం, సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు పట్టణ ఎస్ఐ సైదు బాబు గ్రామిన ఎస్ఐ వేమన కాటన్ సర్చ్ నిర్వహించారు అలాగే త్రిపురాంతకం, ఎర్రగొండపాలెం సర్కిల్ పోలీసులతో కలిసి తెల్లవారుజామున కాటన్ సెర్చ్ చేపట్టారు. ప్రతి ఇంటిని తనిఖీ చేసి వాహనాల పత్రాలు పరిశీలించగా సరైన పత్రాలు లేని 22 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం కాలనీలలో ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా మాదక ద్రవ్యాల విక్రయం లేదా వినియోగం జరిపితే వెంటనే డయల్ 100 లేదా 1972 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు సూచించారు

## మహిళల అభివృద్ధి సమాజ పురోగతికి కీలకం: ఎంఈఓ శార్వాణి






మార్కాపురం మార్చి 7 ( శ్రీ చక్ర)మార్కాపురం సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మార్కాపురం మండల విద్యాశాఖ అధికారిణి శార్వాణి అన్నారు.మార్కాపురం పట్టణంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఏకల గ్రామోత్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళల నైపుణ్యాలు, జీవనోపాధి అవకాశాలపై మహిళలతో చర్చించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడిన శార్వాణి, నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం,నాయకత్వంవంటిఅనేక రంగాలలో ముందుకుసాగుతూదేశ అభివృద్ధికివిశేషంగా దోహదపడుతున్నారనితెలిపారు. మహిళలుతమహక్కులను తెలుసుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.మహిళల సాధికారతకు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిఎంతోఅవసరమని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం, సమాన అవకాశాలుకల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, కోఆర్డినేటర్ సుబ్బు శ్రీధర్, ట్రైనర్లు హారతి, సుజాతతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## కమలా హై స్కూల్ లో ఫాంటసీ ఫియెస్టా ఫన్ ఫేర్ ఘనంగా నిర్వహించారు





మార్కాపురం మార్చి 7 (శ్రీచక్ర)మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్లోకల.కమలాహైస్కూల్‌నందుచిన్నారులకోసం ప్రత్యేకంగా. కార్యక్రమాన్ననిర్వహించిన "ఫాంటసీ ఫియెస్టా" ఫన్ ఫేర్ కార్యక్రమంఎంతో ఉత్సాహంగా ఆహ్లాదకరంగా.మరియు ఆనందంగా నిర్వహించడం జరిగింది. నర్సరీ నుండి 4వ తరగతి వరకు చదువుతున్నవిద్యార్థుల కోసంఏర్పాటుచేసినఈ వినోద కార్యక్రమలు పిల్లలకు మరపురాని అనుభూతిని అందిస్తుందని.ఈ ఫన్ ఫేర్‌లో పిల్లల కోసం బౌన్సీ, ట్రైన్ రైడ్, బాల్ పూల్ వంటి ఆకర్షణీయమైన రైడ్స్‌తో పాటు వివిధ రకాల సరదా ఆటలు, ఛాలెంజ్‌లు, సంగీతం మరియు వినోదకార్యక్ర మాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ఎంతో ఆనందంగా గడిపారు.పాఠశాల ప్రాంగణం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. పిల్లలఉల్లాసాన్నిచూసితల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాల డైరెక్టర్ శ్రీమతి పి. సింధుజ మాట్లాడుతూ,పిల్లలు మెరుగైన విద్యా అభ్యాసం కోసం ఎప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండేందుకు వినోదాత్మక మరియు వినోద కార్యక్రమాలు అవసరమని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా.స్వరూప్ రంజన్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి వినోదాత్మక కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.చదువుతో పాటు ఆటలు, వినోదం కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులుమరియుసిబ్బంది సమన్వయంతో పనిచేసినందుకు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ. పి. పవన్ కుమార్ అభినందనలు తెలిపారు.

## అన్ బిన్ సువడుగల్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ పంపిణీ



కోట : మార్చి 7 (శ్రీ చక్ర):కోట మండలంలోని వంజివాక గ్రామంలో ఉన్న హై స్కూలు నందు 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ ను అన్ బిన్ సువడగల్ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి పంపిణీ చేశారు. ముందుగా చిల్లకూరు హై స్కూలు చిత్రలేఖనం ఉపాధ్యాయులు మల్లికార్జున్ విద్యార్థులకు విలువైన సూచనలు,సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి,పాఠశాల హెడ్ మాస్టర్ నాగయ్య,ఉపాధ్యాయులు,లెక్చరర్ మీాదూరు. శ్రీనివాసులు,మల్లికార్జున్,మీాజూరు.రమేష్ పాల్గొన్నారు.

## బత్తలవాళ్లం రహదారి యందు యూత్ బాధ్యత అనే భావంతో స్పీడ్ బ్రేకర్స్ పెయింటింగ్స్





వరదయ్యపాలెం మార్చ్ 7(శ్రీ చక్ర) బత్తలవల్లం గ్రామం వరదయ్యపాలెం మండలం సత్యవేడు నియోజకవర్గం లో వరదయ్యపాలెం నుంచి తడ కు వెళ్లే మార్గంలో రహదారులు పూర్తిగా వంశమయ్యాయి ఇటుగా ప్రయాణించే ప్రయాణికులు తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి బత్తలవల్లం గ్రామం యూత్ గ్రామ సచివాలయం ఎదురుగా ఉన్న బ్రేక్ కట్ పెయింట్ వేశారు ఇది చూసి ప్రయాణికులు యూత్ ను ఎంతో అభినందించారు.అధికారులు మరమ్మతులపై స్పందించి తరగతినపూర్తిచేసిప్రజలప్రాణాలరక్షించాలని కోరుకుంటున్నారు

## సౌజన్య లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సబ్ కలెక్టర్ శ్రీనివాసులు



మార్కాపురం మార్చి 7 ( శ్రీచక్ర)మార్కాపురం సౌజన్య లో మహిళా దినోత్సవ వేడుకలు.. పట్టణంలోని ఎస్వికేపి కళాశాల రోడ్ లో ఉన్న సౌజన్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మెప్మా,, ఐసిడిఎస్ సిబ్బంది తోపాటు మిగతా అన్ని శాఖల అధికారు లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా ఏర్పడి న తర్వాత మొదటి సారిజరు గుతున్న ఈ కార్యక్ర మాన్ని.విభిన్నంగానిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేసామని.ఆయనచెప్పారు.జిల్లాలోనిమహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జంకె



మార్కాపురంమార్చి7 (శ్రీచక్ర)మార్కాపురం పట్టణంలోని విద్యానగర్ నందు గుండంచర్ల సర్పంచి ఇండ్లా రామకృష్ణారెడ్డి కుమార్తె రమాదేవి వివాహ కార్యక్రమం లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించినమన మాజీ శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి

## స్వదేశీ ఉత్పత్తుల వినియోగానికి ప్రజలు ముందుకు రావాలి. బిజెపి రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం. మార్చి 7 (శ్రీ చక్ర)మార్కాపురం.ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలని, అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో రాష్ట్రంలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందని అన్నారు. దేశంలో స్వదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని, అలాగే స్థానిక పరిశ్రమలకు ప్రోత్సాహం లభించడమే కాకుండా, యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఏలూరి పేర్కొన్నారు.. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రజలు స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఆ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి ప్రతి భారతీయుడు తనవంతు బాధ్యతగా స్వదేశీ వస్తువులను వినియోగించాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం ద్వారా దేశం ఆర్థికంగా మరింత శక్తివంతంగా మారుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రత్నం పేట మునిసిపల్ హై స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..



రామచంద్రాపురం, మార్చి 7 (శ్రీచక్ర)రామచంద్ర పురం లోని రత్నంపేట మునిసిపల్ హైస్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్ శ్రీనివాస పద్మావతి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల లోని మహిళా ఉపాధ్యాయినిలను మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ ను ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. పూర్వ కాలంలో స్త్రీ లకు చదువుకునే అవకాశం లేదు. కానీ నేడు అందరికీ విద్య అందుబాటు లోకి రావడంతో ప్రస్తుత కాలంలో మహిళ లందరూ పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ధీటుగా రాణిస్తు_న్నారు అని ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి అన్నారు.సమాజంలో ఏదైనా సాధించాలంటే విద్య చాలా అవసరమని కావున ప్రతి ఒక్కరూ శ్రద్ధ గా చదవాలని విద్యార్దిని విద్యార్థులు కు సూచించారు. ఇంత ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను నిర్వహించిన ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.

## ఎన్ ఎం ఎం ఎస్ ఫలితాలలో కాజులూరు విద్యార్థుల విజయభేరి

కాజులూరు, మార్చి 7 (శ్రీచక్ర)కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు సంబంధించిన పరీక్షలో కాజలూరు ఉన్నత పాఠశాల నుండి 7 గురు విద్యార్థులు భవ్య శ్రీలత, బేబీ జాహ్నవి, అనుష్క, అక్షిత, హేమశ్రీ, లలితాదిత్య, కార్తికేయరాజు లు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలియజేశారు. ఎంపికైన వీరందరికీ ఇంటర్మీడియట్ వరకూ 4 సంవత్సరాలు పాటు సంవత్సరానికి 12వేల రూపాయలు కేంద్రప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు అకడమిక్ కరికులంతో పాటు ఈ పరీక్ష కోసం అవసరమైన సిలబస్ ను కూడా అదనంగా సాధన చేసి స్కాలర్ షిప్ సాధించినట్లు తెలియజేశారు. విద్యార్థులు స్కాలర్ షిప్ సాధించేలా తర్ఫీదు నిచ్చిన ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, శివ ప్రసాద్, బాషా, బుజ్జిబాబు, సుజాత, రాజ రాజేశ్వరి, విజయలక్ష్మి, శివకృష్ణ లను అభినందించారు. స్కాలర్ షిప్ సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు మరింత ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలో ఎంపికవ్వాలని పిలుపునిచ్చారు. స్కాలర్ షిప్ కి ఎంపికైన విద్యార్థులను కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, కమిటీ సభ్యులు, మండల విద్యాశాఖాధికారులు డేవిడ్, జాన్, కూటమి నాయకులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు సత్య ప్రసాద్, హరినాథ్,శ్రీనివాసరావు, శ్రీషా లక్ష్మి కామేశ్వరి, గీతా కృష్ణవేణి,నాగేశ్వరి,మాణిక్యాంబ, ఈశ్వరరావు, రామకృష్ణ, యుగంధర్,పద్మావతి, భవానీ, సురేఖ, సత్యనారాయణ, వెంకట రమణి తదితరులు అభినందించారు.



## కాజులూరులో నిర్విరామంగా ప్రశిక్షణ మహా అభియాన్.పలువురు బిజెపి నేతలు హాజరు








కాజులూరు, మార్చి 7 (శ్రీచక్ర)భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర, పార్టీ ఆదేశాల మేరకు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపువేరకు, దేశవ్యాప్తంగా మార్చి 7 వ తారీఖు నుండి, ఏప్రిల్ 14, 2026 వరకు జరిగే పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రమైన కాజులూరు గ్రామంలో పెద్ద ఆంజనేయస్వామి గుడి వద్ద గల కళ్యాణ మండపంలో, 24 గంటల పాటు 7 కాలాంశాలతో నిర్విరామంగా కొనసాగింది .మండల అధ్యక్షులు పుణ్యవంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడబాల సత్యనారాయణ విచ్చేయగా 7కాలాంశాలకి ముఖ్య వక్తలుగా తమనంపూడి రామకృష్ణారెడ్డి, కర్రి చిట్టిబాబు, విత్తనాల కరిమెల స్వామి,, సలాది శేఖర్, సలాది వీరబాబు, పాల్గొని ప్రసంగించారు, 200 మంది పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తలతో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, మండల ప్రశిక్షణ కన్వీనర్ నిమ్మన రాజేష్, మండల ప్రశిక్షణ కోకన్వీనర్లు ముసిని ఏడుకొండలు, జక్కా శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, నియోజవర్గ స్వచ్ఛభారత్ కన్వీనర్ సొసైటీ డైరెక్టర్ దేవు పట్టాభి, జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి,,రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు తలాటం అమ్మాజీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పైడికొండల రామకృష్ణ, కే శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి తలాటం వెంకటరమణ, సొసైటీ డైరెక్టర్ పల్లిపాలెం, కోటి నాగేశ్వరరావు, రొక్కాల సత్తిబాబు, చందాల దుర్గాప్రసాద్, తదితర కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం

### అధ్యక్ష , కార్యదర్శిగా: గణపతి, ఏడుకొండలు

### రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి









కాజులూరు, మార్చి 7( శ్రీచక్ర)కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు శనివారం కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలను బీసీ వెల్ఫేర్ శాఖ (రిటైర్డ్) డిప్యూటీ డైరెక్టర్ ఎస్. ధనరాజు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గవర్నింగ్ బాడీ సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు షేక్ రెహమాన్ ,( తెలుగు ప్రభ) కేసన గంగరాజు (ఆంధ్రప్రభ)సమక్షంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. తొలుత రిటర్నింగ్ అధికారి నామినేషన్ పత్రాలను పరిశీలించారు. మొత్తం ఏడు పదవులకు గాను నామినేషన్లు స్వీకరించగా, ముఖ్యంగా ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. అనంతరం ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, జాయింట్ సెక్రటరీ, ట్రెజరర్, ఈసీ సభ్యులు-6, ఈసీ సభ్యులు-7 పదవులకు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించారు.అధ్యక్ష పదవికి వీరవల్లి గణపతి మరియు దేవు మహేశ్వరరావు పోటీలో ఉండగా, ఎట్టకేలకు దేవు మహేశ్వరరావు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో వీరవల్లి గణపతి కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. ధనరాజు ప్రకటించారు.అలాగే దేవు మహేశ్వరరావును ప్రెస్ క్లబ్ యూనియన్ గౌరవ సభ్యునిగా యూనియన్ సభ్యులు నియమించారు. ఎన్నికల అనంతరం యూనియన్ సభ్యులు రిటర్నింగ్ అధికారి ఎస్. ధనరాజును గజమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.గవర్నింగ్ బాడీ సభ్యులుగా షేక్ రెహమాన్ ,కేసన గంగరాజు లు వ్యవహరించగా గౌరవ సభ్యులుగాదేవు మహేశ్వరరావులను ప్రకటించారు.కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ నూతన కార్యవర్గం: అధ్యక్షులుగా వీరవల్లి గణపతి, (అవినీతి పై నిఘా) ప్రధాన కార్యదర్శి గా దడాల ఏడుకొండలు (పెన్ పవర్) ఉపాధ్యక్షులు గాఅనుసూరి శ్రీనివాస్ , (జి ఎస్ బి వార్త)ట్రెజరర్ గా కేసన గంగరాజు , జాయింట్ సెక్రటరీగా తోట శివకృష్ణ , ( శ్రీచక్ర)ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా అత్తిలి వెంకట రమణ,(ఆంధ్రాన్యూస్)పోతుల సత్య కిశోర్,(గళం)మొత్తం ఏడుగురు సభ్యులు కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ నూతన బాడీగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. ధనరాజు అధికారికంగా ప్రకటించారు.ఎన్నికైన సభ్యులను రిటర్నింగ్ అధికారి అభినందిస్తూ, ప్రెస్ క్లబ్ యూనియన్ జర్నలిస్టుల ఐక్యతకు ఇది నిదర్శనమని ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గెద్దాడ ప్రత్యూష, తదితరులు హాజరయ్యారు.ఐక్యతతో యూనియన్ అభివృద్ధి: అధ్యక్షులు గణపతి.నూతనంగా ఏర్పడిన యూనియన్ సభ్యులు సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు వీరవల్లి గణపతి పేర్కొన్నారు.ఈసంర్భంగా నూతన అధ్యక్షులు గణపతి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలక్రితం చెయ్యెత్తి జై కొట్టు అన్న రీతిలో నాడు ఏర్పడిన కాజులూరు మండల కార్యవర్గం ఏరోజు సంఘం అభివృద్ధికి పాటుపడక పోయినా కనీసం సంఘం సభ్యులతో కార్యకలాపాలు సైతం జరుపుకోవడంతో గత రెండు నెలలుగా మండలపరిదిలో పలువురు వర్కింగ్ జర్నలిస్టులతో మూడు సమావేశాలు,ఒక అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం సమావేశాలకు హాజరైన పలువురు విలేకరులు ఒక నిర్ణయానికి వచ్చి గతవారం రోజులుగా నూతన సంఘం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.దీంతో నియమ నిబంధనలతో కూడిన చట్టబద్ద రీతిలో శనివారం రిటర్నింగ్ అధికారి ఎస్ . ధనరాజు, సమక్షంలో గవర్నర్ బాడీ సభ్యులు రెహమాన్, గంగరాజు లు ఆద్వర్యంలో కాజులూరు మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైయ్యిందని పేర్కొన్నారు.ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని మండలపరిదిలోఅదికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు అభినందించి ఈసంధర్భంగా శుభాకాంక్షలుతెలియజేసారు.

## విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలి... ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి వినతి



కర్నూలు రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర ఉద్యోగాలను పరిశీలించాలని కోరుతూ శనివారం విజయవాడలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విశ్వవిద్యాలయాల్లో బోధన బోధనేతర ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో ఉన్నత విద్యలో ఆశించిన స్థాయిలో మార్పులు జరగడం లేదు అంతేకాకుండా పరిశోధనలు ఏమాత్రం ఏ విశ్వవిద్యాలయంలో కూడా జరగడం లేదు. విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ముఖ్యంగా వెనకబడ్డ రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అనేక సమస్యలకు కేంద్రాలుగా ఉన్నటువంటి విద్యాలయాల్లో టీచింగ్ లాంటిచింగ్ పోస్టులను భర్తీ చేసి ఉన్నత విద్యకు కృషి చేయాలని కోరడం జరిగింది

## మన పల్లె మన నీరు పనులు నిర్వహణకు చర్యలు .. జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్



పుట్టపరి _స్టానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు మన పల్లె మన నీరు పనుల లో భాగంగా జల సంరక్షణ మరియు భూగర్భ జలాల పెంపు కొరకు చెరువులు , సప్లయ్ ఛానెల్ , కాస్కేడ్ చెరువులు కంప చెట్లు తొలగింపు మరియు పూడిక తీసే పనులు వర్ష కాలం కంటే ముందే యుద్ధ ప్రతిపాదన పనులు చేయవలనీ అని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ జీ .విశ్వనాద రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు డి.గురుమూర్తి , సురేందర్ రెడ్డి, పీడీ విజయేంద్ర ప్రసాద్, గ్రౌండ్ వాటర్ ఏ డి రాజశేఖర్ రెడ్డి , డి ఈ ఈ లు గంగాధర, గంగాద్రి, రమణ రెడ్డి , మండల ఏ .ఈ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.



## వాయిద్య పరికరాలు అందజేత





శ్రీశైలం సుమిత్ గణపతి మోర్గ్, నాందేడ్, మహారాష్ట్ర వారు పలు వాయిద్య పరికరాలను దేవస్థానానికి విరాళంగా అందజేశారు.వీటి విలువ సుమారు రూ. 1.20,660/-లు ఉంటుందని దాతలు తెలియజేశారు.దాత అందజేసిన ఈ వాయిద్య పరికరాలను ఈ రోజు ( 07.03. 2026) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు దేవస్థానం నాదస్వర సిబ్బందికి అందజేశారు. శృతి, తాళం, డోలు పరికరాలు మరియు నాదస్వర పరికరాలను అందజేయడం జరిగింది. కార్యక్రమములో ఆలయ విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరిదాసు, సంబంధిత గుమాస్తా వై. దివాకరరెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## 3500 కోట్ల నష్టం..440 కోట్ల జప్తు

విజయవాడ, మార్చి 7,ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో రూ.441.63 కోట్ల విలువైన చర, స్థిర ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసింది. కేశిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థలు, బూనేటి చాణక్య, వాసుదేవ రెడ్డి బంధువులు, ఇతర వ్యక్తులు, సంస్థలకు చెందిన ఆస్తులను మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం స్వాధీనం చేసుకుంది. జప్తు చేసిన ఆస్తుల్లో బ్యాంకు నిల్వలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, భూములు, ఇతర స్థిరాస్తులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రాష్ట్ర సీఐడీ నమోదు చేసిన కేసును ఆధారంగా చేసుకుని ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. మద్యం విధానంలో అవకతవకల వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.4,000 కోట్ల నష్టం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.2019కి ముందు రాష్ట్రంలో మద్యం వ్యాపారం పారదర్శకంగా, సాఫ్ట్‌వేర్ ఆధారిత వ్యవస్థ ద్వారా నడిచేది. కొనుగోలు నుంచి విక్రయాల వరకు ప్రతి దశను డిజిటల్‌గా నమోదు చేసేవారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం రిటైల్ మద్యం దుకాణాలను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ సమయంలో ఆటోమేటెడ్ వ్యవస్థను నిలిపివేసి మాన్యువల్ విధానాన్ని అమలు చేసినట్లు దర్యాప్తులో బయటపడిందని పేర్కొంది. దీంతో సరఫరా ఆర్డర్లు జారీ చేసే విషయంలో అధికారులకు విస్తృత స్వేచ్ఛ లభించిందని ఈడీ తెలిపింది.మాన్యువల్ విధానాన్ని ఉపయోగించి మార్కెట్‌లో ఉన్న కొన్ని ప్రముఖ మద్యం బ్రాండ్లను పక్కన పెట్టారని దర్యాప్తులో తేలింది. అదే సమయంలో కొందరు ఇష్టమైన బ్రాండ్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చి సరఫరా ఆర్డర్లు మంజూరు చేసినట్టు వెల్లడైంది. అదే పేర్లతో పోలి ఉండే కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టి వాటి ధరలను కృత్రిమంగా పెంచారని ఈడీ పేర్కొంది. దీంతో డిస్టిలరీలకు అధిక లాభాలు వచ్చి అవి లంచాల రూపంలో తిరిగి సిండికేట్ సభ్యులకు చేరినట్టు వెల్లడయింది.సరఫరా

# ఏపీ లిక్కర్ స్కామ్

ఆర్డర్లు పొందేందుకు డిస్టిలరీలు ఒక్కో కేసు ధరలో 15 నుంచి 20 శాతం వరకు కిక్‌బ్యాక్‌లు చెల్లించాల్సి వచ్చిందని దర్యాప్తులో తేలింది. చెల్లించేందుకు నిరాకరించిన తయారీదారులపై ఒత్తిడి తెచ్చి చెల్లింపులు నిలిపివేయడం, ఆర్డర్లు తిరస్కరించడం వంటి చర్యలు తీసుకున్నట్టు వెల్లడైంది. ఈ వ్యవహారాలకు సంబంధించిన సమాచారాన్ని దాచేందుకు ఎన్‌క్రిప్టెడ్ వాయిస్ కాల్స్, సిగ్నల్ వంటి యాప్‌లను ఉపయోగించినట్టు ఈడీ తెలిపింది. ఇందులో బూనేటి చాణక్య , ముప్పిడి అవినాష్ అలియాస్ సుమిత్, మహ్మద్ సైఫ్ వంటి వారు కీలక పాత్ర పోషించినట్టు పేర్కొంది.కేశిరెడ్డి రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని సిండికేట్ రాష్ట్రంలో మద్యం కొనుగోలు?పంపిణీ వ్యవస్థను ప్రభావితం చేసి బహుకోట్ల కుంభకోణం నిర్వహించినట్టు ఈడీ పేర్కొంది. ంఖూఃఅఒ కొనుగోలు ప్రక్రియలో జోక్యం చేసి రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.3,500 కోట్ల నష్టం కలిగించినట్టు దర్యాప్తులో తేలింది. సిండికేట్ సభ్యులు కిక్‌బ్యాక్‌ల రూపంలో సుమారు రూ.3,500 కోట్ల వరకు వసూలు చేసినట్టు గుర్తించింది.కొన్ని డిస్టిలరీలను నియంత్రణలోకి తీసుకుని వాటి ద్వారా అక్రమ ఆదాయం సృష్టించినట్టు ఈడీ తెలిపింది. అదాన్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్, లీలా డిస్టిలరీలు, యూ.వి. డిస్టిలరీలు వంటి సంస్థలకు అధిక వ్యాపారం కల్పించినట్టు పేర్కొంది. మద్యం రవాణా టెండర్‌ను సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించి గతంతో పోలిస్తే ఎక్కువ ధరలు చెల్లించినట్టు కూడా వెల్లడించింది. ఆ కాంట్రాక్టు ఆదాయంలో కొంత భాగాన్ని ఇతర సంస్థల ద్వారా మనీలాండరింగ్ చేసినట్టు గుర్తించింది.కొన్ని డిస్టిలరీలు ముడిసరుకు, ప్యాకేజింగ్ సరఫరా పేరుతో కల్పిత కంపెనీలను ఉపయోగించి నిధులను నగదుగా మార్చినట్టు ఈడీ తెలిపింది. ఈ అక్రమ నిధులను భూములు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేపట్టడం వంటి మార్గాల్లో పెట్టుబడిగా మార్చినట్టు వెల్లడించింది. ఇందుకోసం ఈశాన్వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ఈడి ఎంటర్‌టైన్‌మెంట్, యూని కార్పొరేట్ సొల్యూషన్స్, ట్యాగ్ డెవలపర్స్ వంటి సంస్థలను వినియోగించినట్టు తెలిపింది.కొనుగోలు, సరఫరా విధానాలను ప్రభావితం చేసి సిండికేట్ నెలకు సుమారు రూ.100 కోట్ల వరకు అక్రమ ఆదాయం పొందినట్టు దర్యాప్తులో తేలింది. ఈ నగదు కిక్‌బ్యాక్‌లను హైదరాబాద్‌లోని వివిధ ప్రదేశాల్లో నిల్వ ఉంచినట్టు కూడా గుర్తించింది.ఇప్పటివరకు దర్యాప్తులో రూ.1,048.45 కోట్ల మనీ ట్రైల్ గుర్తించినట్టు ఈడీ వెల్లడించింది. ఇందులో నగదు, బంగారం రూపంలో చెల్లించిన కిక్ బ్యాక్ లు, డిస్టిలరీల నియంత్రణ, మద్యం రవాణా ద్వారా వచ్చిన లాభాలు ఉన్నాయి.ఈ అక్రమ ఆదాయంతో ఆస్తులు కొనుగోలు చేసి వ్యక్తిగత లాభాల కోసం వినియోగించినట్టు తేలింది. కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.

## గామాలపాడు లో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

పల్నాడు ,దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో ఐదుగురు సీఐలు, పదిమంది ఎస్సైలు మరియు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.గ్రామంలో అనుమానాస్పద ప్రాంతాలను తనిఖీ చేస్తూ ఇళ్లను, వాహనాలను పరిశీలించారు. తనిఖీల సమయంలో సరైన పత్రాలు లేని సుమారు 40 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పలుగులు, గొడ్డళ్లు వంటి ప్రమాదకర ఆయుధాలను కూడా పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలపై పోలీసులు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, సమాజానికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని వివరించారు. మాదక ద్రవ్యాల నివారణ కోసం గ్రామస్తులు సహకరించాలని పోలీసులు కోరగా, గ్రామస్థులు డ్రగ్స్కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడటం కోసం ఇలాంటి చర్యలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. పోలీసుల అవగాహన కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో దాచేపల్లి సిఐ భాస్కర్, ఎస్సైలు గామలపాడు గ్రామ పెద్దలు శంకర శెట్టి సుబ్బారావు సుంకర శ్రీనివాసరావు సాంబ తదితరులు పాల్గొన్నారు

## విజయవాడలో ఊహించని ఘటన

విజయవాడ,పోలీసుల కార్డాన్ సెర్చ్ సందర్భంగా అనుకోని ఘటన ఎదరయింది. స్థానిక బాలాజీ హోటల్ లో పోలీసులపై కాల్పులు జరిపేందుకు దుండగుడు ప్రయత్నం చేసాడు. ట్రిగ్గర్ లాక్ కావడంతో అదృష్టవశాత్తు బుల్లెట్ బయటికి రాలేదు. దాంతో ప్రమాదం తప్పింది. పోలీసులు వెంటనే దుండగుడిని పట్టుకుని అతని వద్ద ఉన్న 9 ఎం ఎం తుపాకి.. ఐదు బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు.

## పెళ్లిళ్లు..ఓదార్పులేనా....

కడప, మార్చి 7,గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా వెళ్లి బాధితుల్ని పరామర్శించేవారు. కానీ ఇప్పుడు ఆయన రూట్ మారిపోయింది. ఘోర విషాదాలు జరిగినా పట్టించుకోవడం లేదు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఓదార్చడానికి పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. పార్టీ నేతలు అరెస్టు అయితే యాత్రగాతో వెళ్లి పరామర్శలు చేస్తున్నారు. అదికూడా కొంత మంది కే. మిగిలిన వారిని ఇంటికి పిలిపిచుకుని ఓదారుస్తున్నారు. ఇక ప్రజాసమస్యలు.. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే మాత్ర అసలు వెళ్లడం లేదు. ఈ నెలలో రెండు, మూడు ఘోర విషాదాలు ఏపీలో జరిగాయి. ఒకటి కల్తీ పాల విషాదం, రెండు బాణసంచా విషాదం. ఉత్తరాధ్రలో డయోరియా వల్ల కూడా కొంతమంది చనిపోయారు. సాధారణంగా ఇలాంటివి జరిగినప్పుడుప్రతిపక్ష పార్టీలు హడావుడి చేస్తాయి. కానీ జగన్మోహన్ రెడ్డి అసలు పట్టించుకోలేదు జగన్ పరామర్శలు చేస్తారని వైసీపీ వర్గాలు అనుకున్నా.. ఈ వారం ఆయన పెళ్లిళ్లకు మాత్రవే పరిమితమయ్యారు. గత రెండేళ్లుగా జగన్ చేస్తున్నది ఇదే. వైసీపీ ఓడిపోయిన తర్వాత జగన్ రాజకీయం పూర్తిగా విజిటింగ్ ప్రొఫెసర్ తరహాలో జరుగుతోంది. వారానికి మూడు, నాలుగు రోజులు మాత్రమే తాడేపల్లిలో ఉంటున్నారు. బుధవారం వచ్చి శుక్రవారం బెంగళూరుకు వెళ్లిపోతున్నారు. ఈ సమయంలో ఓ ప్రెస్మీట్ లేకపోతే పార్టీ నేతలతో సమావేశం సందర్భంగా మాట్లాడి ఆ వీడియోలను విడుదల చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లిన సందర్భాలు తక్కువ. ఓ సారి చిత్తూరులో మామిడి రైతులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లారు. ఆ తర్వాత పార్టీ నేతల ఇళ్లకు పరామర్శలకే వెళ్లారు. జగన్మోహన్ రెడ్డి తన పర్యటనలను ఎక్కువగా రాజకీయ కారణాలకే పరిమితం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత జగన్ వైఖరిలో స్పష్టమైన మార్పు వచ్చిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ప్రజలు తిరస్కరించారన్న భావనలో జగన్ ఉన్నారని .. ఆ అసంతృప్తి ఆయనలో ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే జగన్ స్వయంగా తనకు నలభై శాతం ఓటు బ్యాంక్ ఉందని చెబుతూ ఉంటారు. ఆ కోణంలోనే ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన ప్రతిపక్ష హోదాలో ఉండి కూడా, ఆయన కేవలం ప్రెస్ నోట్లు, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం కావడం పార్టీ క్యాడర్ ను అసంతృప్తికి గురి చేస్తోంది. అయితే వైసీపీ పెద్దలు మాత్రం మరో విధంగా స్పందిస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులపై కేసులు బనాయిస్తోందని, వారిని కాపాడుకోవడమే ప్రస్తుతానికి ప్రాధాన్యత అని జగన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. 2019లో గెలిచిన దగ్గర నుండే జగన్ జనంతో నేరుగా మమేకం అవ్వడం తగ్గించారనే విమర్శలు ఉన్నాయి. ఉన్నాయి. ఇప్పుడు ఓడిపోయిన తర్వాత కూడా అదే ధోరణి కొనసాగించడం రాజకీయంగా ఆత్మహత్యాసదృశ్యమేనన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఒకప్పుడు ఓదార్పు యాత్ర పేరుతో ఊరూరా తిరిగిన జగన్, ఇప్పుడు అదే ప్రజలు కష్టాల్లో ఉంటే వెళ్లడానికి వెనకాడుతుండటం ఆయన ఇమేజ్‌ను దెబ్బతీస్తోంది. అయితే జగన్ మూడేళ్ల పాటు ప్రజా సమస్యలను పట్టించుకోకూడదని..చివరి రెండేళ్లు పాదయాత్ర చేస్తారు కాబట్టి అంతా కవర్ అయిపోతుదని పార్టీ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రజలు ఆయన మూడేళ్లు ఏం చేశారన్నది మర్చిపోతారని. చివరి రెండేళ్ల పోరాటంతోనే ఓట్లేస్తారని అంటున్నారు.

## అంతా ఫీల్ గుడ్ కాదా..

విజయవాడ, మార్చి 7, కృష్ణా జిల్లా తిరువూరు నియోజకవర్గంలో గత కొంతకాలంగా సాగుతున్న రాజకీయ వివాదాలకు ఎట్టకేలకు తెరపడింది. కొలికపూడితో మంతెన సత్యనారాయణ రాజు భేటీ అయి, పార్టీలో దీనిపై ఉన్న సీరియస్ నెస్, రాజకీయంగా కలిగే నష్టాలను చర్చించారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి మధ్య కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించారు. అనంతరం ఈ వివాదాలపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్పందించారు. తిరువూరులో నియోజకవర్గంలో నెలకొన్న విభేదాలన్నీ ముగిసినట్లేనని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పరిణామాలు పార్టీ ప్రతిష్టకు ఏవైనా ఇబ్బందులు కలిగించి ఉంటే తాను చింతిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు మళ్లీ రిపీట్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.అధికార ప్రోటోకాల్, పరస్పర గౌరవం గురించి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో ఎంపీకి ఇవ్వాల్సిన గౌరవాన్ని ఖచ్చితంగా ఇస్తానని, అదే సమయంలో ఆయన నుంచి కూడా తాను అదే గౌరవాన్ని ఆశిస్తున్నానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులం కార్డును వాడటం తన అభిమతం కాదని, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన ప్రాణాలకు ముప్పు ఉందని గురువారం ఆరోపించారు. నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కళ్యాణోత్సవం సందర్భంగా జరిగిన ఘటనను ఉటంకిస్తూ, తనపై దాడి చేసి చంపేందుకు పక్కా ప్రణాళిక జరిగిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీ కార్యాలయం నుంచే మధ్యాహ్నం నుండి జనాన్ని సమీకరించాలని ఆదేశాలు వెళ్లాయని, తనను లక్ష్యంగా చేసుకుని ఈ కుట్ర పన్నారని చేసిన వ్యాఖ్యలపై టీడీపీ అధిష్టానం స్పందించింది. ఇది వ్యక్తిగతంగానే కాదు, పార్టీకి నష్టం కలిగిస్తుందని.. విభేదాలు మంచిది కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.రక్షణ కల్పించాల్సిన పోలీసు యంత్రాంగం తీరుపై కూడా ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిఘా వర్గాల ద్వారా తన గన్ మెన్‌కు ముందస్తు హెచ్చరికలు అందినప్పటికీ, తనకు కనీసం ఒక అదనపు కానిస్టేబుల్‌ను కూడా భద్రతగా కేటాయించలేదని ఆయన ప్రశ్నించారు. నెమలి వేణుగోపాల స్వామి ఆలయ కళ్యాణం సమయంలో కరెంట్ తీసివేసి చీకట్లో తనపై దాడి చేయాలని ప్లాన్ చేశారని, అయితే పోలీసులు అందుకు నిరాకరించడం వల్ల ప్రమాదం తప్పిందని తనకు సమాచారం ఉందని ఆయన వెల్లడించారు.తన కారు అద్దాలు పగలగొట్టి, టైర్ల గాలి తీసి తనను అడ్డుకుని భౌతిక దాడి చేయాలని చూశారనే స్పష్టమైన ఆధారాలు తన వద్ద ఉన్నాయని కొలికపూడి శ్రీనివాసరావు మీడియాతో చెప్పారు. ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే అయ్యుండి కూడా తనకు భద్రత కల్పించడంలో వైఫల్యం చెందడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు తిరువూరు నియోజకవర్గంలో రాజకీయ ఉత్కంఠను మరింత పెంచాయి.

## జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

తిరుపతి,తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఏకకాలంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిధిలోని అన్ని సబ్‌డివిజన్లలో పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు అనుమానాస్పద ప్రాంతాలు, నివాస ప్రాంతాలు, అద్దె ఇళ్లను ప్రత్యేకంగా పరిశీలిస్తూ ప్రతి ఇంటిని సోదా చేసి అక్కడ నివసిస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అద్దెదారులు, వలస కార్మికులు మరియు ఇతరుల వివరాలను నమోదు చేసుకొని అవసరమైన సమాచారాన్ని సేకరించారు. అదేవిధంగా ప్రాంతాల్లో సంచరిస్తున్న వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు తీసుకున్నారు. వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు చట్టాలను గౌరవించడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులకు సహకరించాలని ప్రజలందరితో ముకుముడిగా ప్రతిజ్ఞ చేయించారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా రెండో రోజు మహా కుంభాభిషేక మహోత్సవాలు

విజయవాడ, మార్చి 7,ఇంద్రకీలాద్రిపై వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ వారి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవాలు రెండో రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నేడు శనివారం తెల్లవారుజామునే విచ్చేసిన పూజ్యశ్రీ స్వామిజీ పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ఉదయం 9:30 గంటలకు స్వామిజీ వారు అమ్మవారి దర్శనార్థం ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బొర్రా రాధాకృష్ణ (గాంధీ), మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇూ) సీనా నాయక్ లు స్వామిజీ వారికి ఘనస్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారిని ఆహ్వానించి, అమ్మవారి ప్రత్యేక దర్శనం మరియు ఆశీస్సులు పొందేలా ఏర్పాట్లు చేశారు. ముఖ్యాంశాలు:కుంభాభిషేక క్రతువు: 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ విశిష్ట ఘట్టంలో భాగంగా రెండో రోజు అష్టోత్తర కలశ స్థాపన, విశేష హోమాలు నిర్వహించబడుతున్నాయి.అధికారుల పర్యవేక్షణ: భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కమిషనర్ రామచంద్ర మోహన్ గారు, ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇూ) శ్రీ సీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## విజయవాడ విద్యాదరాపురం లో దారుణం

### మూడు సంవత్సరాల పాప పై యాసిడ్ పోసిన స్కూల్ టీచర్

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

విజయవాడ,విజయవాడ విద్యాదారపురం నేషనల్ ప్లే స్కూల్ లో టీచర్ చేసిన నిర్వాకం ఆలస్యంగా బయటపడింది. ఫిబ్రవరి 23 వ తారీకు పాపను నేషనల్ స్కూల్ దగ్గరపాపను తల్లీ దింపింది. కాసేపటికి స్కూల్ నుంచి పాప బాతురూమ్ లో పడిపోయింది అని తల్లి కి ఫోన్ వచ్చింది. వెంటనే పాప తల్లీ, అక్క స్కూల్ కి వచ్చి ఏడుస్తూ ఉన్న పాపని హాస్పిటల్ కి తీసుకువెళ్లారు . పాపను హాస్పిటల్ కు తీసుకువెళ్తే నిజాలు బయటపడ్డాయి. తల్లిదండ్రులు స్కూల్ దగ్గర కు వెళ్లి స్కూల్ యజమానాన్ని గట్టిగా అడుగగా నిజం స్కూల్ యాజమాన్యం ఒప్పుకుంది. హాస్పిటల్ లో బిల్లు కట్టి చేతులు దులుకుకుంది. తరువాత కొంత డబ్బులు ఇచ్చి రాజీకి రమ్మని స్కూల్ యాజమాన్యం చెప్పింది. తల్లిదండ్రులు ఒప్పుకోవకపోవడం తో బెదిరింపులకు దిగింది. ఈ విషయాలు బయటకు చెప్తే మీ అంతుచుస్తాను అంటూ ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు వార్నింగ్ ఇచ్చారు. డీసీపీ తమ చుట్టం అంటూ తల్లిదండ్రులకు బెదిరించారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తమ కూతురిపై ఇంత కూరాత్మకంగా గాయపరిచిన వారిని శిక్షించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## మార్చి 24 నుండి 28వ తేదీ వరకు శ్రీ వేదనారాయణస్వామి వారి సూర్యపూజోత్సవం, తెప్పోత్సవాలు

తిరుపతి, 2026 మార్చి 07 మార్చి 21న మత్స్య జయంతి నాగలాపురం శ్రీ వేదవల్లి సమేత వేదనారాయణ స్వామివారి వార్షిక సూర్యపూజ మహోత్సవం, తెప్పోత్సవాలు మార్చి 24 నుండి 28వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. శ్రీమహావిష్ణువు మత్స్యావతారం రూపంలో సంవత్సరాల కొలది యుద్ధం చేసి వచ్చినందున, స్వామి దివ్య శరీరానికి వెచ్చదనం కలిగించేందుకు సూర్య భగవానుడు తన కిరణాలను స్వామివారి మీద ప్రసరింపచేయడమే సూర్యపూజోత్సవం. ఈ ఉత్సవంలో ప్రధాన రాజగోపురం నుండి 630 అడుగుల దూరంలో గల మూలవిరాట్టుపై సూర్యకిరణాలు నేరుగా ప్రసరిస్తాయి. మొదటి రోజు స్వామివారి పాదాలపై, రెండో రోజు నాభిపైన, మూడో రోజు స్వామి శిరస్సుపై సూర్యకిరణాలు ప్రసరించి స్వామి దివ్యరూపాన్ని మరింత తేజోవంతం చేస్తాయి.మార్చి 24 నుండి 28వ తేదీ వరకు జరుగనున్న వార్షిక సూర్యపూజ మహోత్సవం, తెప్పోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం



నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటల నుండి 6.30 గంటల వరకు భక్తులకు సూర్యపూజ దర్శనం కల్పించనున్నారు. రాత్రి 7.30 గంటల నుండి 9.00 గంటల వరకు తిరువీధి ఉత్సవం జరుగనుంది.మార్చి 24 నుండి తెప్పోత్సవాలు :శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో మార్చి 24 నుండి 28వ తేదీ వరకు ఐదు రోజుల పాటు తెప్పోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం 6.30 నుండి 7.30 గంటల వరకు తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. మొదటి రోజు శ్రీదేవి భూదేవి సమేత వేదనారాయణస్వామివారు, రెండవ రోజు గోదాదేవి సమేత వేదనారాయణస్వామివారు, మూడవ రోజు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు, నాల్గవ రోజు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేదనారాయణస్వామివారు, ఐదవ రోజు శ్రీదేవి భూదేవి సమేత వేదనారాయణస్వామివారు తెప్పలపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. తెప్పోత్సవాల అనంతరం మొదటి మూడు రోజులు స్వామి, అమ్మవార్ల (తిరుచ్చి) తిరువీధి ఉత్సవం, నాల్గవ రోజు ముత్యపుపందిరి వాహనం, ఐదవ రోజు పెద్దశేష వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.మార్చి 21న మత్స్య జయంతి :శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో మార్చి 21వ తేదీన మత్స్య జయంతి ఘనంగా జరుగనుంది.ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పి, తోమాల, అర్చన నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 7 నుండి 8.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేదనారాయణస్వామివారికి మత్స్య జయంతి ఉత్సవం(తిరువీధి ఉత్సవం) నిర్వహిస్తారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు శాంతిహోమం, ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఆలయ మాఢవీదులలో ఉరేగుతు భక్తులను అనుగ్రహిస్తారు.ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ సాయంత్రం ఆధ్యాత్మిక, భక్తి, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## వాడపల్లికి పోటెత్తిన భక్తులు

కొత్తపేట ,కోనసీమ వాడపల్లి వెంకన్న దర్శనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో భక్తులు వేకువ జామునుండే పోటెత్తారు. చందన స్వరూపుడు స్వయంభూ కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తులు వచ్చారు.శనివారం పర్వదినం కావడం తో వాడపల్లిలో స్వయంభూ గా వెలసిన చందన స్వరూపుడు ఏడుశనివారాలు ఏడుప్రదక్షిణలు వెంకన్న బాబుగా ఖ్యాతి గాంచి అశేష భక్త జనంతో మొక్కులు తీర్చుకోవడానికి స్వామివారి

దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. భక్తులు నాలుగు మాడవీధుల గుండా గోవింద నామస్మరణతో ఏడు ప్రదక్షిణలు అనంతరం స్వామిని దర్శించి వారి వారి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు మాట్లాడుతూ వృద్ధులకు, దివ్యాంగులకు, చంటి బిడ్డల తల్లులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనాలు ఏర్పాటు చేశామని క్యూ లైన్ లో ఉన్న భక్తులకు మంచినీరు, బిస్కెట్లు అదజేస్తున్నామని దర్శనానంతరం భక్తులకోసం ఏర్పాటు చేసిన ఉచిత అన్న ప్రసాదం స్వీకరించాలన్నారు

# మహిళలకంటే పురుషులు ఎత్తు ఎందుకు ఉంటారో తెలుసా..?



సాధారణంగా మహిళల కంటే పురుషులు ఎందుకు ఎత్తు ఉంటారనే విషయం అందరికి తెలిసిందే. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గమనించిన ఒక సాంప్రదాయక లైంగిక ద్విరూపత. ఈ వ్యత్యాసం జన్యుపరమైన కారకాలు, హార్మోన్ల ప్రభావం మరియు పోషణ వంటి అనేక అంశాల కారణంగా ఏర్పడుతుంది.పురుషుల్లో టెస్టోస్టిరోన్ అనే హార్మోన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలను కొంతవరకు నియంత్రిస్తుంది.ఎత్తు పెరుగుదలలో జన్యువుల పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. తల్లిదండ్రుల ఎత్తు, కుటుంబ చరిత్ర వంటివి ఎత్తును నిర్ణయించడంలో పాత్ర వహిస్తాయి.ఆరోగ్యకరమైన ఆహారం, ముఖ్యంగా కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎముకల పెరుగుదలకు అవసరం.క్రమమైన వ్యాయామం ఎముకలను బలపరుస్తుంది మరియు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అయితే ఇది ఒక సాధారణీకరణ మాత్రమే. రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా? అయినప్పటికీ, ఈ సాధారణీకరణ అన్ని మహిళలు మరియు అన్ని మగవారికి వర్తించదు. అంటే కొంతమంది మహిళలు కొంతమంది పురుషుల కంటే ఎత్తుగా ఉండవచ్చు. ఇది జన్యుపరమైన వైవిధ్యాలు, జీవనశైలి మరియు ఆరోగ్య పరిస్థితుల వంటి అనేక కారకాల వల్ల సంభవిస్తుంది.ఎత్తు మన జీవితకాలంలో మారుతూ ఉంటుంది. బాల్యంలో వేగంగా పెరుగుదల జరుగుతుంది, కానీ యుక్తవయసులో పెరుగుదల నెమ్మదిగా ఉంటుంది. వృద్ధాప్యంలో ఎముకలు కుంచించుకోవడం వల్ల ఎత్తు తగ్గుతుంది. మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి వ్యక్తి నుండి జన్యువులు, పోషణ, జీవనశైలి వంటి అనేక కారణాలు ఎత్తును ప్రభావితం చేస్తాయి.మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎత్తు ఒకరి విలువను నిర్ణయించదు. ఎత్తు కంటే ఆరోగ్యం, తెలివితేటలు, మంచితనం వంటి గుణాలు ఎంతో ముఖ్యమైనవి.మహిళలకంటే పురుషులు సాధారణంగా ఎత్తుగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. అయితే, ప్రతి వ్యక్తి వేరు మరియు అనేక అంశాలు ఎత్తును ప్రభావితం చేస్తాయి.

# మద్యం తాగేటప్పుడు స్టఫ్ తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి

మద్యం తాగడం అనేది ఈరోజుల్లో చాలా సాధారణమైపోయింది. వీకెండ్ పార్టీలంటూ, పబ్ లంటూ.. ఇలా యువత రకరకాల పేర్లతో పార్టీలు చేసుకుంటూ ఆ పార్టీల్లో మద్యం తీసుకోవడానికి అలవాటుపడుతున్నారు. వారానికోసారేకదా అని ప్రారంభంలో అనుకుంటున్నారు.. తర్వాత అది వ్యసనంగా మారిపోతోంది. కొందరికైతే మద్యం లేకపోతే రోజు గడవదు అని చెప్పొచ్చు. మద్యం తాగేటప్పుడు మధ్యమధ్యలో ఏదో ఒకటి తింటుంటారు. మద్యం రుచి నచ్చకపోవడంవల్ల, అది చేదుగా ఉండటంవల్ల రుచి కోసం ఇలా చేస్తుంటారు. అసలు ఇలా స్టఫ్ తీసుకోవడానికి గల కారణాలేమిటనే విషయాన్ని తెలుసుకుందాం. మంచింగ్‌కు ప్రధాన కారణాలు రుచిని మెరుగుపరచడం... కొంతమందికి మద్యం రుచి నచ్చకపోవచ్చు. ఈ కారణంగా రుచిని మెరుగుపరచడానికి మంచింగ్ చేస్తారు. ఉదాహరణకు బీర్‌తో పాటు చిప్స్ లేదా పప్పులు తింటారు. మద్యం ప్రభావాన్ని వేగంగా అనుభవించడం... కొందరు మంచింగ్ చేయడం వల్ల మద్యం వేగంగా శరీరంలోకి చేరి, మత్తు త్వరగా వస్తుందని భావిస్తారు. కడుపు నిండుగా ఉండేలా చేయడం... ఖాళీ కడుపుతో మద్యం తాగితే త్వరగా మత్తు వచ్చే అవకాశం ఉంటుంది. దీన్ని నివారించడానికి కొంతమంది మంచింగ్ చేస్తారు. సాంస్కృతిక కారణాలు... కొన్ని సమాజాల్లో మద్యం తాగేటప్పుడు మంచింగ్ చేయడం ఒక సాంస్కృతిక ఆచారంగా ఉంటుంది. ఆకలిని తీర్చడం... కొంతమందికి మద్యం తాగేటప్పుడు ఆకలి వేస్తుంది. దీన్ని తీర్చడానికి మంచింగ్ చేస్తారు. రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా? మంచింగ్‌కు ఉపయోగించే ఆహారాలు పప్పులు... ఇవి క్రంచీగా ఉండటంతో మద్యం తాగేటప్పుడు మంచి అనుభూతిని కలిగిస్తాయి. పిజ్జా, బర్గర్లు... ఇవి భారీగా ఉండటంతో కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. చాక్లెట్... చాక్లెట్‌లో ఉండే చక్కెర మద్యం యొక్క చేదు రుచిని తగ్గిస్తుంది. పండ్లు, కూరగాయలు... ఇవి ఆరోగ్యకరమైన ఎంపిక.మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి మంచింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు కాలేయం దెబ్బతింటుంది... మద్యం తాగడం వల్ల కాలేయంపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో పాటు మంచింగ్ చేస్తే ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది. బరువు పెరుగుదల... మంచింగ్‌లో ఎక్కువ కేలరీలు ఉంటాయి. దీని వల్ల బరువు పెరుగుతారు. జీర్ణ సమస్యలు... కొన్ని రకాల ఆహారాలు మద్యంతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. హ్యాంగోవర్... మంచింగ్ చేయడం వల్ల హ్యాంగోవర్ సమస్య మరింత తీవ్రమవుతుంది.



# పెదవుల రంగును బట్టి మీ ఆరోగ్య సమస్యలు తెలుసుకోవచ్చు!

పెదవులు మన ముఖానికి అందాన్ని ఇచ్చే అవయవాలే కాదు, మన ఆరోగ్యం గురించి కూడా చాలా చెబుతాయి. సాధారణంగా ఆరోగ్యకరమైన పెదవులు మృదువుగా, గులాబీ రంగులో ఉంటాయి. అయితే, పెదవుల రంగులో మార్పులు చోటుచేసు కోవడం, కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతంగా ఉండొచ్చు. పెదవుల రంగును గమనించడం ద్వారా శరీరంలో జరుగుతున్న మార్పులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు. 1. పెదవుల రంగు ఫ్లగా ఉండడం: పెదవులు ఎర్రగా కాకుండా తెల్లగా కనిపించడం శరీరంలో ఆరోగ్య సమస్యల సూచనగా ఉంటుంది. ముఖ్యంగా రక్తహీనత (అనీమియా) ఉన్న వారిలో ఈ పరిస్థితి కనిపించవచ్చు. రక్తంలో హెమోగ్లోబిన్ స్థాయులు తగ్గినప్పుడు, శరీరం లో ఆమ్లజనక పంపిణీ తగ్గి, పెదవులు తెల్లగా మారతాయి. ఇది శరీరానికి తగిన పోషకాలు అందటం లేదనేది స్పష్టంగా సూచిస్తుంది. జీవితంలో అతన్ని ఎప్పటికీ వదులుకోను: సమంత షాకింగ్ కామెంట్స్ 2. నీలం లేదా ఊదా రంగు పెదవులు: పెదవులు నీలం లేదా ఊదా రంగులోకి మారడం సిర్యానోసిస్ అనే సమస్యకు సంకేతం. ఇది రక్తంలో ఆమ్లజనక స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు చోటచేసుకుంటుంది. గుండె, ఊపిరి తిత్తుల సంబంధిత సమస్యలు ఉన్నప్పుడు లేదా రక్తప్రసరణలో ఆటంకం ఉన్నప్పుడు ఈ పరిస్థితి కనిపించవచ్చు. ఇది అత్యవసర వైద్య చికిత్స అవసరం ఉన్న పరిస్థితిగా పరిగణించబడుతుంది. 3. ముదురు



ఎర్రగా లేదా బూడిద రంగులో పెదవులు: ముదురు ఎర్ర లేదా బూడిద రంగు పెదవులు డీహైడ్రేషన్‌కు లేదా శరీర వేడి ఎక్కువగా ఉన్న సంకేతం కావొచ్చు. శరీరంలో తగిన మోతాదులో నీరు లేకపోతే, పెదవులు పొడిబారటమే కాకుండా రంగు మారుతాయి. అలాగే, ఇది బ్లడ్ ప్రెజర్ అసమతుల్యతకు కూడా సంకేతం కావొచ్చు.4. ముదురు నల్లని చారలు: పెదవుల మీద ముదురు నల్లని చారలు ఉంటే, అది పొడిచర్మం లేదా అధిక సూర్యరశ్మి కారణంగా తలెత్తే చర్మ సమస్యల సూచన కావొచ్చు. అలాగే, ఇది కొంతమంది కోసం మెలనిన్ ఉత్పత్తి ఎక్కువగా ఉండే పరిస్థితి కావొచ్చు. కొన్నిసార్లు ఇది హార్మోనల్ మార్పులకు సంబంధించిన సమస్యలను కూడా సూచించవచ్చు. "పంచదారకు బదులుగా బెల్లం తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి" 5. పసుపు రంగు పెదవులు: పెదవులు పసుపు రంగులోకి మారడం యకృత్తు సమస్యలకు సంకేతం కావొచ్చు. జాండిస్ వల్ల ఇది జరుగుతుంది, ఇది బైలిరుబిన్ స్థాయిలు శరీరంలో అధికంగా ఉండటాన్ని సూచిస్తుంది. ఇది వెంటనే వైద్య సలహా అవసరం ఉన్న పరిస్థితి. 6. గులాబీ కన్నా ముదురు ఎరుపు: పెదవులు మామూలు గులాబీ కన్నా ఎక్కువ ఎర్రగా కనిపిస్తే, అది హైపర్ బ్లడ్ ఫ్లో లేదా శరీరంలో వేడి అధికంగా ఉన్న సంకేతం కావొచ్చు. ముఖ్యంగా శరీరంలో చక్రవాత సంబంధిత మార్పుల సంకేతంగా కూడా ఇది ఉండవచ్చు. పెదవుల రంగు మారడానికి కారణాలు: "రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా?" శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల పెదవులు పొడిగా మారి, రంగు మారడం జరుగుతుంది. శరీరంలో రక్తం తక్కువగా ఉండటం వల్ల పెదవులు లేతగా లేదా తెల్లగా మారవచ్చు. విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్ల లోపం కూడా పెదవుల రంగును ప్రభావితం చేస్తుంది.సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల పెదవులు పొడిగా మారి, వాపు రావచ్చు. ధూమపానం పెదవుల రంగును మార్చి, నల్లగా మార్చడానికి కారణమవుతుంది. కొన్ని రకాల మందులు పెదవుల రంగును మార్చవచ్చు. అంతే కాకుండా కొన్ని రకాల అంటువ్యాధులు కూడా పెదవుల రంగును ప్రభావితం చేస్తాయి. కొన్ని ఆహారాలు లేదా పదార్థాలకు అలెర్జీ ఉండటం వల్ల పెదవులు ఉబ్బిపోవచ్చు లేదా ఎర్రగా మారవచ్చు. పెదవుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా? శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడం వల్ల పెదవులు పొడిబారకుండా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల పెదవులు ఆరోగ్యంగా ఉంటాయి. ధూమపానం పెదవులకు హాని కలిగిస్తుంది. ఎండ నుండి పెదవులను రక్షించడానికి లిప్ బామ్‌తో పాటు సన్‌స్క్రీన్ కూడా వాడండి. పెదవులు పొడిబారకుండా ఉండటానికి లిప్ బామ్‌ను రోజూ వాడండి. పెదవుల రంగులో ఏదైనా మార్పు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెదవుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.


# కళ్ళు ఆరోగ్యంగా ఉండాలా? అయితే ఇవి తినండి!



సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. అటువంటి కళ్ళ ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం చాలా మంది కంటి సమస్యలతో బాధపడుతూ చిన్న వయసు నుండి కళ్ళజోళ్ళు వాడాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే కంటి ఆరోగ్యం కోసం మంచి ఆహారాలను తీసుకుంటే అటువంటి ఇబ్బందులు లేకుండా కళ్ళను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు అని డైటీషియన్లు చెబుతున్నారు. మరి కంటి ఆరోగ్యం కోసం తీసుకోవలసిన ఆహారాల విషయానికి వస్తే.. క్యారెట్లు క్యారెట్లలో బీటా కెరోటిన్ ఉంటుంది. విటమిన్ ఏ తో కూడి ఉంటుంది. ఇది మన కంటి ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది. ప్రతి ఒక్కరూ తమ డైట్ ప్లాన్ లో క్యారెట్ లను చేర్చుకోవడం వల్ల రేచీకటి సమస్య నుంచి బయటపడతారు. దృష్టి సమస్యలు బాగా తగ్గుతాయి. జగన్ సోదరుడికి కూటమి ప్రభుత్వం భారీ గిఫ్ట్..!! చేపలు చేపలలో ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ ఉంటాయి. చేపలు రెటీనా ఆరోగ్యానికి బాగా తోడ్పడతాయి. చేపలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. బచ్చలి కూర బచ్చల కూర వంటి ఆకుకూరలలో కంటి ఆరోగ్యానికి మేలు చేసే బోలెడు పోషకాలు ఉంటాయి. లుటీన్ మరియు జియాక్సంతిన్ వంటివి, కెరోటినాయిడ్స్ వంటివి బచ్చలకూరలో ఉండడం వల్ల ఇవి మన కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గుడ్లు కోడిగుడ్లు జింక్ యొక్క అద్భుతమైన మూలం. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయి. జింక్ విటమిన్ ఏ ను కాలేయం నుండి రెటీనాకు రవాణా చేయడంలో సహాయపడుతుంది. కనుక గుడ్లు కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. "చద్దన్నం తింటున్నారా? ముందు ఇది తెలుసుకోండి!" బ్లూ బెర్రీస్ కళ్ళు ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు బ్లూ బెర్రీస్ ని కూడా తీసుకుంటే మంచిది. ఇందులో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఒత్తిడిని అలసటను తగ్గించడానికి సహాయపడతాయి. ఇది కంటిలోని సున్నితమైన రక్తనాళాలను కాపాడతాయి. మీ ఆహారంలో బ్లూ బెర్రీస్ ను భాగం చేసుకుంటే మంచిది.మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి 5 బ్రోకలీ బ్రోకలీ అనేది విటమిన్ సి, లుటిన్,జియాక్సంతిన్ మరియు బీటా కెరోటిన్ యొక్క పోషకాలతో ఇది కంటి ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. దృష్టి సంబంధిత సమస్యల ప్రమాదాన్ని బ్రోకలీ తగ్గిస్తుంది. చిలకడదుంపలు చిలకడదుంపలు బీటా కెరోటిన్ యొక్క అద్భుతమైన మూలం. ఇది మన కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. చిలకడదుంపలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అవసరమైన పోషకాహారం అందించినట్టు అవుతుంది. ఇది కంటి సమస్యలను బాగా తగ్గిస్తుంది. " హెయిర్ ఫాల్ బాధిస్తుందా? ఈ ఆహారాలతో జుట్టు రాలటం తగ్గుతుంది!" బాదం పప్పు ఇక బాదంపప్పులో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. బాదంపప్పును ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దృష్టిలోపాలు తగ్గి కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## టీ20 ప్రపంచ కప్: అచ్చిరాని అహ్మదాబాద్‌లో.. గొప్ప రికార్డ్ లేని కివీస్‌పై! టీమిండియా కప్పు కొడుతుందా?



టీ20 ప్రపంచ కప్ 2026 ముగింపు దశకు చేరుకుంది. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా న్యూజిలాండ్-భారత జట్లు తుది పోరులో తలపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా.. కాస్త తడబడుతూనే ఫైనల్‌కు చేరుకుంది. సెమీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 253 పరుగుల భారీ స్కోర్ చేసినప్పటికీ.. టీమిండియా కేవలం 7 పరుగుల తేడాతోనే గెలిచింది.భారీ అంచనాలతో బరిలోకి దిగిన అభిషేక్ శర్మ ఫామ్ లేమి, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తేలిపోతుండటం, దూబే ధారాళంగా పరుగులివ్వడం, ఫీల్డింగ్ లోపాలు వంటి సమస్యలు భారత జట్టుకు శాపంగా మారాయి. మరోవైపు సెమీ ఫైనల్‌లో సౌతాఫ్రికాపై భారీ విజయాన్ని నమోదు చేసి ఫైనల్‌కు దూసుకొచ్చిన న్యూజిలాండ్.. రెట్టించిన ఉత్సాహంతో ఉంది. ఈ నేపథ్యంలో టీ20 ఫార్మాట్‌లో ఈ ఇరు జట్ల ప్రదర్శనలు గతంలో ఎలా ఉన్నాయంటే..!టీ20 ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకు టీమిండియా-న్యూజిలాండ్ జట్లు మూడుసార్లు తలపడ్డాయి. ఆ మూడింట్లోనూ న్యూజిలాండ్ జట్టే విజయం సాధించింది. న్యూజిలాండ్‌పై భారత్ ఓ అత్యధికంగా 180 పరుగులు చేయగా.. అత్యల్పంగా 79 పరుగులు చేసింది. టీమిండియాపై న్యూజిలాండ్ అత్యధికంగా 190 పరుగులు చేయగా.. అత్యల్పంగా 79 పరుగులు చేసింది. మొత్తంగా ఈ మెగా టోర్నీ చరిత్రలో కివీస్‌పై టీమిండియాకు గొప్ప రికార్డేమీ లేదు. ఈ గణాంకాలు అభిమానులను కాస్త కలవరపెడుతున్నాయి. మరి ఈ సారి అచ్చిరాని అహ్మదాబాద్ స్టేడియంలో.. అస్సలు గొప్ప రికార్డు లేని న్యూజిలాండ్ జట్టుతో టీమిండియా పోరాడి గెలిచి నిలుస్తుందా? వరుసగా రెండో సారి టీ20 ప్రపంచ కప్‌ను ముద్దాడుతుందా? అనేది చూడాల్సి ఉంది.అయితే టీ20 ఫార్మాట్లో కివీస్‌పై టీమిండియాదే పైచేయి. అభిమానులకు ఈ విషయం కాస్త ఊరటనిచ్చే అంశమే. ఈ ఇరు జట్లు ఇప్పటి వరకు 30 టీ20ల్లో తలపడ్డాయి. ఇందులో భారత్ 18 మ్యాచ్‌లు గెలిస్తే.. న్యూజిలాండ్ 11 మ్యాచుల్లో విజయం సాధించింది. టీ20 సిరీస్‌లో భాగంగా కివీస్‌పై అభిషేక్ శర్మకు మంచి రికార్డు ఉంది. ప్రస్తుతం ఫామ్ లేమితో ఇబ్బంది పడతున్న అభిషేక్.. ఈ మ్యాచ్‌తో తిరిగి పుంజుకునే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే.. టీమిండియా విజయం లాంఛనమే. మరి కివీస్‌పై టీమిండియా ప్రతీకారం తీర్చుకుంటుందా? అనేది తెలియాలంటే రేపటి వరకు ఆగాల్సిందే!

## టీ20 ప్రపంచ కప్ ఫైనల్: మ్యాచ్‌కు ముందు టీమిండియా హోటల్ మార్పు!

టీ20 ప్రపంచ కప్ 2026 కీలక పోరుకు సిద్ధమైంది. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా న్యూజిలాండ్-భారత్ జట్లు ఫైనల్ మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ నేపథ్యంలో ఓ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అదే టీమిండియా బస చేసే హోటల్‌ను బీసీసీఐ చివరి నిమిషంలో మార్చినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక సమాచారం లేదు. ఉన్నట్టుండి హోటల్ మార్పునకు గల స్పష్టమైన కారణాలు కూడా లేవు.టీమిండియా-న్యూజిలాండ్ మధ్య జరగనున్న ఫైనల్ మ్యాచ్ వీక్షించాలనుకునే అభిమానుల కోసం పశ్చిమ రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ముంబై నుంచి అహ్మదాబాద్‌కు ప్రత్యేక రైలును నడపనుంది. ఇప్పటికే అహ్మదాబాద్‌కు విమాన టికెట్ల ధరలు పెరిగిన నేపథ్యంలో పశ్చిమ రైల్వే తీసుకున్న ఈ నిర్ణయం అభిమానులకు కాస్త ఊరటినిచ్చింది. మరోవైపు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ ప్రత్యేక విమానాలు నడుపుతున్నాయి. దేశంలోని పలు నగరాల నుంచి అహ్మదాబాద్‌కు విమాన టికెట్లకు డిమాండ్ పెరగడంతో విమానయాన సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. టీమిండియాకు మద్దతుగా వేల సంఖ్యలో అభిమానులు నరేంద్ర మోదీ స్టేడియానికి చేరుకోనున్నారు.



## ఈసారైనా గెలవండి.. లేదంటే ఆ చోకర్స్ ట్యాగ్ మీకిచ్చేస్తా: కివీస్‌కు డేల్ స్టెయిన్ వార్నింగ్

టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం న్యూజిలాండ్, భారత్ జట్లు తుది పోరులో తలపడనున్నాయి. ఈ రసవత్తర సమరానికి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా కానుంది. అయితే సెమీ ఫైనల్‌లో సౌతాఫ్రికాను చిత్తుగా ఓడించి.. కివీస్ ఘనంగా ఫైనల్‌కు చేరుకుంది. టోర్నీ ఆసాంతం అజేయంగా నిలిచిన ప్రొటీస్.. సెమీ ఫైనల్‌లో పూర్తిగా తేలిపోయింది. ఫిన్ అలెన్ విధ్వంసకర శతకంలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుని టోర్నీ నుంచి నిష్క్రమించింది. దీంతో మరోసారి సౌతాఫ్రికాను 'చోకర్స్' అంటూ నెటిజన్లు విమర్శలు గుప్పించారు. ఈ చోకర్స్ అంశంపై సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం డేల్ స్టెయిన్ ఘాటుగా స్పందించాడు.'అందరూ సౌతాఫ్రికాను చోకర్స్ అని పిలుస్తుంటారు. కానీ నేను మాత్రం ఒకటే చెప్పాలనుకుంటున్నాను. న్యూజిలాండ్ కూడా ఇప్పటి వరకు పెద్దగా ప్రపంచ కప్‌లు గెలవలేదు. పైగా మాకంటే ఎక్కువసార్లు కివీస్ ఫైనల్స్ ఆడింది. ఫైనల్ వరకు వచ్చి ఆఖరి మెట్టుపై బోల్తా పడింది. కాబట్టి న్యూజిలాండ్ జట్టుకు నేను సూచించేదేమిటంటే.. ఈ సారైనా మీరు ప్రపంచ కప్ గెలవండి.. ఒకవేళ మీరు ఈసారి కూడా ఓటమిపాలైతే మా 'చోకర్స్' ట్యాగ్‌ను అధికారికంగా మీకు ఇచ్చేస్తా. ఇక నుంచి ఆ ట్యాగ్ మీదే అవుతుంది. నాకు న్యూజిలాండ్ జట్టు అంటే ఇష్టమే. కానీ వారు భారత్‌ను ఓడించలేరు. భారత్ ఓడిపోవాలంటే వాళ్లు అన్ని విభాగాల్లోనూ



దారుణంగా విఫలమవ్వాలి. అయితే టీమిండియాను న్యూజిలాండ్ ఓడిస్తుందా? అనే ప్రశ్న ఎదురైతే లేదు అనే చెబుతాను' అని డేల్ స్టెయిన్ కుండబద్దలు కొట్టినట్టు తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

## టీ20 వరల్డ్‌కప్ ఫైనల్.. బుమ్రాపై ప్రశంసలు కురిపించిన కివీస్ కెప్టెన్



అహ్మదాబాద్: టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం అహ్మదాబాద్‌లో జరగనున్నది. దీని కోసం కివీస్, భారత్ జట్లు ప్రిపేరయ్యాయి. అయితే ఇవాళ అహ్మద్‌బాద్ పిచ్‌ను పరిశీలించిన తర్వాత న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ మీడియాతో మాట్లాడారు. నరేంద్ర మోదీ స్టేడియం హై స్కోరింగ్ మ్యాచ్‌కు వేదికయ్యే అవకాశాలు ఉన్నట్లు చెప్పాడు. భారతీయ బౌలింగ్ యూనిట్‌ను సాంట్నర్ ప్రశంసించాడు.మరీ ముఖ్యంగా స్పీడ్ బౌలర్ బుమ్రాపై ప్రత్యేక ప్రశంసలు కురిపించాడు. మోదీ స్టేడియం బ్యాటింగ్ ఫ్రెండ్లీగా కనిపిస్తున్నట్లు చెప్పాడు. ఫ్లాట్ పిచ్ కావడం వల్ల హై స్కోరింగ్ అయ్యే ఛాన్సు ఉన్నట్లు వెల్లడించాడు.బుమ్రా ఒక్కడే సమస్య కాదు అని, భారత బౌలింగ్ యూనిట్ బలంగా ఉన్నట్లు చెప్పాడు. కానీ ఇంగ్లండ్‌తో జరిగిన సెమీస్ మ్యాచ్‌లో బుమ్రా వేసిన బౌలింగ్ ప్రత్యేకమైందని సాంట్నర్ తెలిపాడు. బుమ్రా గురించి ప్రతి ఒక్కరు చర్చిస్తారని, అతను బౌలింగ్ వేస్తున్న తీరు హర్షణీయమన్నాడు. అతని బౌలింగ్‌లో పరుగులు రాబట్టేందుకు ఇంగ్లండ్ ఇబ్బందిపడిందని, మ్యాచ్‌ను ఇండియా వైపు తిప్పింది బుమ్రానే అని సాంట్నర్ తెలిపాడు. భారత జట్టులో ప్రతి ఒక్కరు ఏదో ఓ దశలో రాణిస్తున్నారని, బ్యాట్‌తో అయినా లేక బంతి అయినా మేటి ప్రదర్శిస్తున్నారని, టీమ్‌గా ఆ జట్టు రాణిస్తున్నట్లు కివీస్ కెప్టెన్ చెప్పాడు.

## మీనాకారి నెక్లెస్‌లో మిళమిళ మెరిసిన సారా టెండూల్కర్.. ఆ ఆభరణం ఖరీదెంతో తెలుసా?



ముంబై : మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ తన సోదరుడు అర్జున్ టెండూల్కర్ పెళ్లిలో ధగధలలాడిపోయింది. ముంబైలో జరిగిన విందు కార్యక్రమానికి.. సారా టెండూల్కర్ అత్యంత ఖరీదైన నెక్లెస్‌లో దర్శనమిచ్చింది. చూడచక్కని బొమ్మలా తయారైన సారా.. ఆ వేడుకకు పింక్ శారీ కట్టుకున్నది. ఇక దానికి తగినట్లు రోజ్ పింక్ బ్లౌజ్‌తోనూ స్పెషల్‌గా కనిపించింది. టాప్ స్పోర్ట్స్ స్టార్స్, సెలబ్రిటీలు వచ్చిన ఆ విందు వేడుకకు.. సారా చాలా ఖరీదైన నెక్లెస్ ధరించింది. మీనాకారి కళాకృతికి చెందిన ఆభరణంతో ఆమె మెడ మిళమిళ మెరిసిపోయింది.చీరకట్టులో నిండుగా ఉన్న సారా.. తన మీనాకారి నెక్లెస్‌తో మరింత దివ్యంగా వెలిగిపోయింది. సారా కట్టుకున్న శారీని మనీష్ మల్హోత్రా డిజైన్ చేశారు. ఇక ఆ మీనాకారి ఆభరణం మాత్రం సునీతా షేకావత్ కలెక్షన్‌కు చెందినట్లు గుర్తించారు. సెలబ్రిటీ జ్యులరీ నిపుణుడు ప్రియాన్ష్ గోయల్ ప్రకారం సారా టెండూల్కర్ ధరించిన నెక్లెస్ ఖరీదు సుమారు 40 నుంచి 60 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. సంప్రదాయకరమైన కుందన్ పోల్కీలు, ఫ్లోరల్ మోటిఫ్‌లతో మెరిసే ఆ నెక్లెస్‌ను తయారు చేసేందుకు కనీసం 360 గంటల సమయంల పట్టి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.జైపూర్‌కు చెందిన కళాకారులు ఆ నెక్లెస్‌ను తీర్చిదిద్దినట్లు సునీతా షెకావత్ తన ఇన్‌స్టాలో పేర్కొన్నారు. వజ్రాలతో పాటు కొలంబియన్ ఎమరాల్డ్, సౌత్ సీ పెరల్స్‌తో ఆభరణాన్ని రూపొందించినట్లు చెప్పారు.


## భారత్‌తో ఏకైక టెస్టు: చెలరేగిన సయాలీ.. ఆసీస్ 323 పరుగులకు ఆలౌట్



పెర్త్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మహిళా జట్లు ఏకైక టెస్టులో తలపడుతున్నాయి. ఓవర్ నైట్ 96/3తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్.. 323 పరుగులకు ఆలౌటైంది. టీమిండియాపై 125 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. అన్నాబెల్ సదర్లాండ్(129) శతకంతో అదరగొట్టింది. ఎలీస్ పెర్రీ(76) హాఫ్ సెంచరీ సాధించింది. భారత బౌలర్ సయాలీ సత్ఘరే అరంగేట్రంలో ఔరా అనిపించింది. ఏకంగా 4 వికెట్లు తీసి ఆసీస్‌ను కాస్త కట్టడి చేయగలిగింది. తొలి సెషన్‌లో భారత్ 198 పరుగులకు ఆలౌటైన విషయం తెలిసిందే.తొలి సెషన్‌లో ఆసీస్ బ్యాటర్లు సదర్లాండ్, పెర్రీ మినహా ఇతర ప్లేయర్లు ఎవ్వరూ రాణించలేకపోయారు. జార్జియా వాల్(2), ఫోబ్ లిచ్‌ఫీల్డ్(9), అలీసా హీలీ(13), బెత్ మూనీ(19), ఆష్లీ గార్డ్‌నర్(1), మెక్ గ్రాత్(13), అలానా కింగ్(21), లూసీ హమిల్టన్(23) స్వల్ప పరుగులకే వెనుదిరిగారు. భారత బౌలర్లలో సయాలీ 4, క్రాంతి గౌడ్ 2, దీప్తి శర్మ 2, స్నేహ్ రాణా, షెఫాలీ వర్మ తలొక వికెట్ పడగొట్టారు.




# పవన్ 'ఉస్తాద్'.. వరల్డ్ ఫస్ట్ షో ఎక్కడంటే?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు సిద్ధమవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై రూపొందుతున్న ఆ సినిమాపై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్- హరీష్ శంకర్ కాంబినేషన్ లో గతంలో వచ్చిన గబ్బర్ సింగ్ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. అదే కాంబో మళ్లీ కలిసి పనిచేస్తుండటంతో సినిమాపై ప్రత్యేక ఆసక్తి కనిపిస్తోంది. ఇప్పటికే మూవీకి సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు విడుదలై సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. పవన్ కళ్యాణ్ స్టైల్, హరీష్ శంకర్ మాస్ మేకింగ్ కలిసి వస్తే మరోసారి బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధిస్తుందనే నమ్మకం రెండు తెలుగు రాష్ట్రాల్లోని అభిమానుల్లో కనిపిస్తోంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ మాస్ డైలాగ్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాలో హైలెట్ గా నిలుస్తాయని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. అదే సమయంలో విదేశాల్లో కూడా సినిమాకు మంచి క్రేజ్ కనిపిస్తోంది. యూకేలోని కొన్ని థియేటర్లలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా సినీ వరల్డ్ థియేటర్లలో టికెట్ అమ్మకాలు రీసెంట్ గా స్టార్ట్ అయినట్లు సమాచారం. ఫుల్ జోష్ లో ప్రీ బుకింగ్స్ జరుగుతున్నట్లు తెలుస్తుండగా.. తొలి షోలు బ్రిటన్ టైమ్ ప్రకారం.. మార్చి 18వ తేదీన సాయంత్రం 4.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు) ప్రారంభం కానున్నాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉస్తాద్ భగత్ సింగ్ మొదటి షో అదేనని తెలుస్తోంది. త్వరలో మరిన్ని థియేటర్లలో కూడా టికెట్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయని సమాచారం. ఇక సినిమా విషయానికొస్తే.. పవన్ కళ్యాణ్ సరసన యంగ్ బ్యూటీస్ శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. అశుతోష్ రాణా, నవాబ్ షా, గౌతమి, చమ్మక్ చంద్ర తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సాంగ్స్ ను దేవిశ్రీప్రసాద్ అందిస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను తమన్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ గా అయానక బోస్ పనిచేస్తుండగా, ఎడిటింగ్ బాధ్యతలను చోటా కే ప్రసాద్ నిర్వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మాతలు నవీన్ యెర్నేనీ, వై రవిశంకర్ దాదాపు రూ.150 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే షూటింగ్, డబ్బింగ్ పనులు పూర్తయ్యాయని దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే ఉగాది కానుకగా మార్చి 19వ తేదీన సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. మరి సినిమా ఎలాంటి హిట్ అవుతుందో అంతా వేచి చూడాలి.



# వినూత్నమైన కథాంశంతో 'కాన్‌సిటీ'



అర్జున్ దాస్, అన్నాబెన్, యోగిబాబు, వడివుక్కరసి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రానికి 'కాన్‌సిటీ' అనే టైటిల్ ఖరారు చేసి, టీజర్‌ను శుక్రవారం రిలీజ్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టరుతో ఇప్పటికే ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా... తాజాగా టైటిల్ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. కొత్త సినిమాలు అప్పులతో సతమతమవుతున్న మధ్యతరగతి కుటుంబం నగర జీవితంతో ప్రారంభమయ్యే టీజర్ వరుస ఆశ్చర్యకరమైన సన్నివేశాలతో షాక్ ఇస్తుంది. అర్జున్ దాస్ బృందానికి క్యాష్ మెషీన్ లభించడం, బటన్ నొక్కితే డబ్బు కట్టలు రావడం ఇలాంటి ఆసక్తికర సన్నివేశాలున్నాయి.పవర్ హౌస్ పిక్చర్స్ పతాకంపై రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి నూతన దర్శకుడు హరీష్ దురైరాజ్ కథ సమకూర్చి దర్శకత్వం వహించారు. చెన్నై, మంగుళూరు, ముంబైతో సహా పలు నగరాల్లో చిత్రీకరణ జరుపుకుంది. మధ్యతరగతి కుటుంబ విశేషాలు, వినోదం నగర జీవిత వాస్తవిక అంశాలను మిళితం చేసి పూర్తి వాణిజ్య వినోదాత్మక చిత్రంగా తమిళం, తెలుగు భాషల్లో రూపొందించి, రిలీజ్ చేయనున్నారు.

# రానా నిర్మాతగా సెటిలైపోతాడా?



రానా వెండి తెరపై హీరోగా కనిపించి నాలుగేళ్లు అవుతుంది. 'విరాట పర్వం' తర్వాత హీరోగా కనిపించలేదు. కొన్ని సినిమాల్లో కీలక పాత్రలు..గెస్ట్ రోల్స్ తో తెరపై కనిపించడం మినహా హీరోగా మ్యాకప్ వేసుకోలేదు. కానీ నిర్మాతగా మాత్రం సత్తా చాటుతున్నాడు. ఈనాలుగేళ్ల కాలంలో నిర్మాతగా చాలా బిజీ అయ్యాడు. సొంత బ్యానర్ లోనిర్మించే సినిమాలతో పాటు ఇతర బ్యానర్ల భాగస్వామ్యంలోనూ మరికొన్ని చిత్రాలు నిర్మించాడు. హీరోగా తాను చేయలేని కథల్ని నిర్మాతగా వాటిని వెండి తెరకు ఎక్కించడంలో తన వంతు సహాయాన్ని మేకర్స్ కు అందించాడు. 5'గార్గీ', 'పరేషాన్', 'కీడా కోలా', '35', 'జిగ్రా', ' కొత్త పల్లిలో ఒకడు',' కాంత', 'ప్రేమంటే' ఇలా కొన్ని సినిమాలు నిర్మించి తన అభిరుచుని చాటుకున్నా డు. ఓ నటుడు మ్యాకప్ కు దూరంగా ఉండి సినిమాలు నిర్మించడం ఎంతో గొప్పవిషయం. సాధారణంగా హీరో గా ఎంట్రీ ఇచ్చిన నటుడు, అందులోనూ బ్యాక్ గ్రౌండ్ ఉన్న నటుడు ఫెయిల్యూర్స్ ఎదురయ్యే కొద్ద సక్సెస్ పై పోరాటాన్ని మరింత సీరియస్ గా కొనసాగిస్తాడు. కానీ రానా ఈ విషయంలో ఎంతో బ్యాలెన్స్ గా వ్యవహరించాడు. తన మార్కెట్ ఫరిది దాటి రిస్క్ తీసుకోకూడదని నటుడిగా దూరంగా ఉంటూ నిర్మాతగా బిజీ అయ్యాడు. నాలుగేళ్లగా నిర్మాతగా బిజీ అవ్వడంతో రానా నిర్మాతగానే సెటిలైపోతాడా? అన్న సందేహాలు తాజాగా తెర మీదకు వస్తున్నాయి. రానా నిర్మాతగా బిజీ అవుతోన్న తీరుతోనే చాలా మందిలో ఈ సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తాతయ్య మూవీ మొఘల్ రామానాయుడు చివరి శ్వాస వరకూ సినిమాలు నిర్మిస్తూనే ఉన్నారు. దేశంలో అన్ని భాషల్లోనూ సినిమాలు నిర్మించిన ఏకైక భారతీయ నిర్మాతగానూ ఆయనకు పేరుంది. ఆయన వారసత్వాన్ని అందుకుని పెద్ద కుమారుడు సురేష్ బాబు చాలా సినిమాలు నిర్మించారు. ఈయన్ని కథతో ఒప్పించడం అంత సులభం కాదు. చాలా సెలక్టివ్ గా సినిమాలు నిర్మిస్తుంటారు. రిస్క్ తీసుకోవడానికి ఆలోచించరు. కానీ ఆ రిస్క్ అన్నది గొప్పగా ఉండాలి. అప్పుడే రూపాయి నష్టం వచ్చినా పర్వాలేదనుకుంటారు. అనవసరమైన కథలపై ఖర్చు చేయరు. దర్శక, రచయితలు చెప్పే కథని ఎంతో విశ్లేషించే నిర్మాతగా ఒకే చేస్తారు. తాతాయ్య, తండ్రిలా అంత విశ్లేషణాత్మకంగా రానా మాత్రమే కనిపిస్తున్నాడు. రానా హీరో అయితే అభిరాంను నిర్మాతను చేయాలనుకున్నారు. రామానాయుడు సహా సురేష్ బాబు కూడా అదే అనుకున్నారు. కానీ అభిరాం 'అహింస'తో హీరో అయ్యాడు. పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యాడు. నిర్మాతగా అనుభవం సంపాదించలేదు. తాతయ్య, తండ్రి వారసత్వాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం ఉన్నది మాత్రం రానాకే.

# గద్దర్ పురస్కారాల ప్రకటన..

## ఉత్తమ చిత్రంగా 'రాజు వెడ్స్ రాంబాయి'

కళాకారుల ప్రతిభకు పట్టం కట్టే ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డులను (2025 సంవత్సరానికి గాను) శనివారం అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది స్పెషల్ జ్యూరీ అవార్డుల వివరాలను ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ వెల్లడించారు. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలను, షార్ట్ ఫిల్మ్‌లను ఈ పురస్కారాలకు ఎంపిక చేశారు. తెలుగు చిత్రసీమకు అందించిన సేవలకు గాను మెగాస్టార్ చిరంజీవిని 'ఎన్టీఆర్ జాతీయ పురస్కారం'తో ప్రభుత్వం గౌరవించనుంది. అలాగే కమల్ హాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు, జయసుధకు ఏఎన్నార్ పురస్కారం, ప్రముఖ నిర్మాత అశ్విని దత్‌కు నాగిరెడ్డి చక్రపాణి అవార్డు. సుద్దాల అశోక్ తేజకు సినారే అవార్డు దక్కాయి.

ఉత్తమ చిత్రం : రాజు వెడ్స్ రాంబాయి
ఉత్తమ ద్వితీయ చిత్రం : దండోరా
ఉత్తమ తృతీయ చిత్రం : ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్‌షో
ఉత్తమ నటుడు : నాగ చైతన్య తండేల్
ఉత్తమ నటి : రష్మిక ది గర్ల్‌ఫ్రెండ్
ఉత్తమ దర్శకుడు : సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ ప్రజాదరణ చిత్రం : సంక్రాంతికి వస్తున్నాం
ఉత్తమ సహాయ నటుడు: శివాజీ (దండోరా)
ఉత్తమ సహాయ నటి : భూమిక (యూఫోరియా)




ఉత్తమ సంగీత దర్శకుడు : మార్క్ రాబిన్ (దండోరా)
ఉత్తమ గాయకుడు : అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ గాయని : సాహితీ (కన్నప్ప)
ఉత్తమ బాలనటుడు : మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో)
నేషనల్ ఇంటిగ్రేషన్ ఫిల్మ్: తండేల్.
సామాజిక స్పృహ కలిగిన చిత్రం: కోర్ట్.
ఉత్తమ పరిచయ దర్శకుడు: సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్).
ఉత్తమ బాలల చిత్రం ఒ నటుడు: 'అనగనగా' (చిత్రం)










Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**